నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్-ములుగు
సోమవారం అక్టోబర్ 7, 2024



పురుషోత్తంరెడ్డికి వరంగల్ నేతల నివాళులు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర నీటిపారుదల శాఖ, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తండ్రి పురుషోత్తంరెడ్డి చిత్రపటానికి వరంగల్ జిల్లా కాంగ్రెస్ నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్‌రెడ్డి తండ్రి పురుషోత్తంరెడ్డి ఇటీవల మరణించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో ఆదివారం మహబూబాబాద్ ఎంపీ బలరాంనాయక్, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, 'కుడా' ఛైర్మెన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, వరంగల్ డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కాంగ్రెస్ నాయకులు వరద రాజేశ్వర్‌రావు తదితరులు మంత్రి నివాసంలో పురుషోత్తంరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారంతా మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్‌రెడ్డికి సంతాపాన్ని తెలియచేశారు.



బాధిత కుటుంబానికి మాజీ ఎంపీ పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఏనుగల్ గ్రామానికి చెందిన పాలికోజు శంకరయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుమారుడు రాము, కుటుంబ సభ్యులను ఆదివారం మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమం లో వరంగల్ మార్కెట్ మాజీ డైరెక్టర్ బోయినపల్లి యుగేందర్ రావు, సీనియర్ నాయకులు డాక్టర్ సాంబార్ లింగమూర్తి, చౌటపల్లి సొసైటీ మాజీ చైర్మన్ గంధం బాలరాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు మాసాని వెంకట్, మాధవరావు, బుక్క కుమారస్వామి, గుండారపు సతీష్‌రావు, తంశెట్టి శ్రీనివాస్, కాగితాల రమేష్,మాసాని కుమారస్వామి, దాసరి యాదగిరి, నల్లపు అనిల్, అరిగెల రామకృష్ణ, కొత్తపెల్లి నాగరాజు, నల్లపు అశోక్ శంకపెల్లి వెంకట నారాయణ, కాగితాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వినోద్ కుమార్‌ను కలిసిన బీఆర్ఎస్ నాయకులు

రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్‌ను ఆదివారం ఆయన నివాసంలో వర్ధన్నపేట మండల, పట్టణ బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో కంజర్ల రవికుమార్, మాజీ ఎంపీటీసీ బోయినపల్లి సోమేశ్వరవు, మాజీ వర్ధన్నపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొచ్చు జ్యోతి, యాదగిరి యాదవ్ మాజీ ఇల్లంద గ్రామపార్టీ అధ్యక్షులు, వర్ధన్నపేట పట్టణ రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ కందుగుల నరసయ్య, అయినవోలు దేవస్థానం మాజీ డైరెక్టర్ చందు సాయిలు పాల్గొన్నారు.



ఆత్మ రక్షణ కోసం కరాటే తప్పనిసరి

రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ ధనసరి సూర్య

విజేతలకు బహుమతులు ప్రదానం

నవతెలంగాణ-తాడ్వాయి

ఆత్మ రక్షణ కోసం ప్రతి ఒక్కరూ కరాటే తప్పనిసరిగా నేర్చుకోవాలని రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ ధనసరి సూర్య సూచించారు. ఆదివారం మేడారం సమ్మక్క-సారలమ్మ సన్నిధిలో 9రోజులుగా నైన్త్ మార్షల్ ఆర్ట్స్ అండ్ కరాటే ట్రైనింగ్ క్యాంప్ నిర్వహించగా, ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూర్య హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ ధనసరి సూర్య మాట్లాడుతూ కరాటే సాధనతో విద్యార్థులు, యువకులు మానసికంగా దఢంగా తయారవుతారు అన్నారు. రోగ నిరోధక శక్తి పెరుగుతుందని ఉల్లాసంగా ఉత్సాహంగా కూడా ఉంటారని తెలిపారు. జిల్లా స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి వరకు పాల్గొని ఎన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. శిక్షణ ఇచ్చిన మాస్టర్ పాయం సురేష్, ఊరుగొండ చంద్రశేఖర్, చందా హనుమంత్‌రావును అభినందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్‌గౌడ్, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అభ్యర్థి మారం సుమన్ రెడ్డి, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ గజ్జల రాజశేఖర్, ఆదివాసి మ్యూజియం క్యూరేటర్ కుర్సం రవి, సిద్దబోయిన రమేష్, గొంది లక్ష్మణమూర్తి, గొంది హనుమంతరావు, మైహిపతి అరుణ్, వట్టం మహేష్ పాల్గొన్నారు.



చిత్రలేఖన పోటీల్లో 'విజ్ఞాన భారతి' ప్రతిభ

నవతెలంగాణ-కాశీబుగ్గ

చాగంటి ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన జిల్లాస్థాయి చిత్రలేఖన పోటీలలో నగరంలోని లేబర్ కాలనీ ప్రాంతానికి చెందిన శ్రీసాయి విజ్ఞాన భారతి హై స్కూల్‌కు చెందిన విద్యార్థి కందకట్ల వర్ధన్ అత్యంత ప్రతిభ కనబరిచి కన్సొలేషన్ బహుమతి పొందారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ సామల శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ చాగంటి ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో డాక్టర్ నేరెళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణంలో నిర్వహించిన చిత్రలేఖన పోటీలలో తమ పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి కందకట్ల వర్ధన్ పాల్గొని అకాడమీ డైరెక్టర్ చాగంటి మంజుల చేతుల మీదుగా కన్సొలేషన్ బహుమతితో పాటు ప్రశంసపత్రాన్ని అందుకున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి వర్ధన్‌ను శశిధర్‌రెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు

గుడుంబా పట్టివేత : ఇద్దరిపై కేసు నమోదు

నవతెలంగాణ-వాజేడు

వాజేడు మండలం మండపాక వద్ద జాతీయ రహదారిపై ప్రభుత్వ నిషేధిత గుడుంబా తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు అత్కూరి రవి, అత్కూరి నాదు ఏటూరు నాగారం మం డలం శంకరాజుపల్లి గ్రామా నికి చెందిన వీరు నంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనంపై రూ.80వేల విలువ గల 200 లీటర్ల గుడుంబా తరలిస్తుండగా పోలీసులు అదుపులోకి తీసుకోని, ద్విచక్ర వాహనాన్ని, గుడుంబా పాకెట్లను సిజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రుద్రారపు హరీష్ తెలిపారు.



దసరా సందర్భంగా మండల స్థాయి కబడ్డీ క్రీడలు

నవతెలంగాణ-గోవిందరావుపేట

దసరా పండగ సందర్భంగా ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మండలంలోని పసర గ్రామంలో మండల స్థాయి కబడ్డీ క్రీడలు నిర్వహిస్తున్నట్లు డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అరుణ్ తెలిపారు. ఆదివారం మండలంలోని పసర భగత్‌సింగ్ కార్యాలయంలో అరుణ్ మీడియాతో మాట్లాడారు. గ్రామీణ స్థాయిలో ప్రాచీన కాలం నుండి ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకున్న గ్రామీణ క్రీడ కబడ్డీని ప్రోత్సహించాలన్న సంకల్పంతో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మండల స్థాయి 37వ కబడ్డీ క్రీడలను ఈ నెల 8, 9వ తేదీలలో పసర పాఠశాల మైదానంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడలలో పాల్గొనే వారు వారి జట్ల పూర్తి వివరాలతో 8247679817, 9014321938నెంబర్లను సంప్రదించాలని సూచించారు. జట్టు ఎంట్రీ ఫీజుగా రూ.200లు చెల్లించాలన్నారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ నాయకులు సిరిపల్లి జీవన్, జిట్టబోయిన అరవింద్, మాదాసు శ్రావణ్, సామ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



వైద్య కళాశాలకు అనుమతి వచ్చేనా ?

కళాశాలలో ప్రిన్సిపాల్ మాత్రమే..బోధన వైద్యుల విముఖత

ఎన్ఎంసీ నో.. జాబితాలో నర్సంపేట

ఈ యేడాది ఎంబీబీఎస్ బ్యాచ్‌కి అందడం కష్టమే..!



నవతెలంగాణ-నర్సంపేట

నర్సంపేట వైద్య బోధన కళాశాలకు ఈ యేడాది అనుమతి రావడం కష్టతరంగానే మారింది. ఇటీవల రాష్ట్రం నుంచి ఎన్ఎంసీ అనుమతికై దరఖాస్తు చేసిన 8కళాశాల జాబితాలో నర్సంపేట కూడా ఉంది. వివిధ సాంకేతిక అంశాలను ఎత్తిచూపుతూ ఇటీవల జాతీయ వైద్య కమిషన్ లేటర్ ఆఫ్ పర్మిషన్ ఇవ్వడం కుదరదని తేల్చి చెప్పింది. నర్సంపేటలోని పాకాల రోడ్డులో ప్రస్తుతం జనరల్ ఆసుపత్రి సముదాయం నిర్మాణం తుది దశకు చేరుకొంది. ఈ యేడాది నుంచే వైద్య కళాశాలను 100 సీట్లకు గానూ 50 సీట్లతోనైనా ఆగస్టులో ప్రారంభం చేయడానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తుంది. ఇందుకు ఇటీవల ఎన్ఎంసీ బృందం ఆసుపత్రిని సందర్శించి పనులను పరిశీలించింది. జూలై చివరి నాటికి నిర్మాణ పనులు, మౌళిక సౌకర్యాలు, బోధన వైద్యులు, ఇతర సిబ్బంది నియమాకం పూర్తి చేయాలని సూచించింది. ఆగస్టు చివరి నాటికి ఆసుపత్రిలో సరిపడా అవుట్, ఇన్ పేషట్లు పూర్తి స్థాయిలో నిర్వహణ సంతృప్తికరంగా ఉంటేనే అనుమతి ఇవ్వడం సాధ్యమౌతుందని తేల్చిచెప్పినట్లు అధికారులు తెలిపారు. కళాశాల అనుమతికై 14మంది ప్రొఫెసర్‌లు, 20మంది అసోసియేట్ ప్రొఫెసర్‌లు, 25మంది అసిస్టెంట్ ప్రొఫెసర్‌లు మొత్తంగా 59మంది నియమాకంతో పాటు ఇతర బోధనేతర సిబ్బంది నియమాకం చేసి ఉండాలని ఆదేశించింది. ఈ నెల చివరి నాటికి ఎలాగోలా ఆసుపత్రి నిర్మాణ పనులు పూర్తి చేస్తామని ఇంజనీరు అధికారులు చెబుతున్నారు. ఇక ఆసుపత్రి నిర్వహణ, బోధన వైద్యులు అందుబాట్లోకి రావాల్సి ఉంది. రాష్ట్ర వైద్య శాఖ ఇప్పటికే 59మంది బోధన వైద్యుల నియమాకానికై రెండు దఫాలుగా నోటిఫికేషన్ ఇచ్చినా ఏ ఒక్కరు కూడా ధరఖాస్తు చేయలేదు. ప్రొఫెసర్‌లు రావడానికి విముఖత వ్యక్తం చేసినట్లు తెలుస్తుంది. ఇప్పటి వరకు ఒక్క ప్రిన్సిపాల్ తప్పా కళాశాలలో నియమాకం కాలేదనే చెప్పాలి. వివిధ విభాగాలకు సంబంధించి ఇటీవల 32మంది వైద్య సిబ్బందిని మాత్రమే అవుట్ సోర్సింగ్ పద్దతిలో నియామాకం చేశారు. ఈ నియమాకంలోనూ అవకతవకలు చోటు చేసుకొన్నాయని అభ్యంతరాలు వచ్చాయి. ఈ వివాదం ఇలా ఉండగా కళాశాల అనుమతి కోసం ఎన్ఎంసీ నిబంధనల ప్రకారం ఇప్పటికే పూర్తి స్థాయి ఫ్యాకల్టీ నియమాకం చేసి ఉండాలి. ఆసుపత్రిలో ఇన్, అవుట్ పేషంట్‌లు నమోదు కావాల్సి ఉంది. రాష్ట్రంలో 8 ప్రభుత్వ కొత్త వైద్య కళాశాలలో నియమాక ప్రక్రియ ప్రారంభం కానందున అనుమతి ఇవ్వడం కుదరదని ఎన్ఎంసీ తేల్చి చెప్పిన జాబితాలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ములుగుతో పాటు నర్సంపేట కూడా ఉంది. ఎన్ఎంసీ ఎల్‌వోపీ జారీ చేస్తేనే ఈ యేడాది కేటాయించిన 50ఎంబీబీఎస్ సీట్లతో బోధన ప్రారంభం కానుంది. ఎన్ఎంసీ ఇచ్చిన గడువుకు ఇంకా కేవలం 40రోజుల వ్యవధి మాత్రమే ఉంది. తిరిగి ఆగమేగాల మీద నియమాక ప్రక్రియ ప్రారంభించినా నర్సంపేటలోని మెడికల్ కళాశాలకు రావడానికి వివిధ స్థాయి ప్రొఫెసర్‌లు సుముఖత వ్యక్తం చేయాల్సి ఉంది. ఇన్ని అవరోదాలు, సాంకేతిక అడ్డంకుల నడుమ కళాశాలకు ఈ యేడాది ఎన్ఎంసీ నుంచి అనుమతి రావడం ప్రశ్నార్థకమనే చెప్పాలి. ఇప్పటికైనా నిర్ధీత గడువులోపు ఆసుపత్రి నిర్మాణం, నియమాకాల వేగవంతానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చోరువ కనపర్చి కళాశాల ప్రారంభం అయ్యేలా తగు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.





తెలంగాణ ఉద్యమకారులకు సాయం చేయాలి

ఒక్క దీక్షా దివాస్ కాదు.. సకల జనులు పోరాడారు..

ఆకాంక్షలు నెరవేర్చడం లేదని ప్రశ్నించినందుకే నాటి ప్రభుత్వం నిర్బంధం..

ప్రజాస్వామ్య విస్మృతాన్ని వినియోగించుకొనే భవిష్యత్ కార్యచరణ

తెలంగాణ ఉద్యమకారుల సదస్సులో ప్రొఫెసర్ కోదండరామ్



నవతెలంగాణ-నర్సంపేట

తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం సాయం అందించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరామ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని సిటిజన్ క్లబ్ ఫంక్షన్ హాల్‌లో ఎస్‌కే.జావెద్ అధ్యక్షతన నిర్వహించిన తెలంగాణ ఉద్యమకారుల సదస్సులో ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ కోదండరామ్ మాట్లాడారు. రాజకీయ ఏజెండా తెలంగాణ ఉద్యమం సాగిందని, ఒక్క పార్టీతోనే కాదని పలు రాజకీయ పార్టీలు తెలంగాణ ఉద్యమానికి మద్దతుగా నిలిచాయని గుర్తు చేశారు. తెలంగాణ అస్థిత్వాన్ని అణిచివేసిన వలసవాదుల పాలనకు వ్యతిరేకంగా సకల జనులను ఏకం చేసి ఉద్యమం చేపట్టామన్నారు. తెలంగాణ ఉద్యమం నిస్వార్థంగా సాగినందునే ప్రత్యేక రాష్ట్రం సాధ్యపడిందన్నారు.సాధించుకున్న రాష్ట్రంలో అధికారం చేపట్టిన ప్రభుత్వం కేవలం ఒక్క దీక్ష దివాస్ వల్లనే తెలంగాణ వచ్చిందని చెప్పే ప్రయత్నం చేశారని దీనిని తాము తీవ్రంగా వ్యతిరేకించామన్నారు. సకల జనులు కొట్లాడారని, 1200ల మంది ప్రాణ త్యాగాల ఫలితంగా రాష్ట్రం సిద్ధించిందని చెప్పడం నచ్చకనే నాటి ప్రభుత్వంలోని పెద్దలు తమపై నిర్బందాలను ప్రదర్శించారని విమర్శించారు. చరిత్రను వక్రీకరించడమే కాదు ఉద్యమ ఆకాంక్షలు మరిచిందని ప్రశ్నించడం వల్లనే అనేక దఫాలుగా నిర్బంధాలు విధించి అణిచివేసిందన్నారు. ఉద్యమ చరిత్రను గుర్తు చేసుకోవడం ద్వారా భవిష్యత్‌కు స్ఫూర్తినిస్తుందని అభిప్రాయపడ్డారు. ఇప్పటి ప్రభుత్వంలో మాట్లాడే స్వేచ్ఛ ఉందని, ఫోన్ ట్యాపింగ్‌లు లేవు, భయం లేదు, నిర్బంధాలు లేవని ప్రశాంతంగా ఉందన్నారు. ఇదివరకు చెప్పే అవకాశం కూడా ఉండేది కాదన్నారు. ప్రజాస్వామ్యాన్ని విస్మృతాన్ని వినియోగించుకుంటునే భవిష్యత్ కార్యచరణ రూపుదించుకుందమన్నారు.తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులు, న్యాయవాదులు క్రియశీక పాత్ర పోషించరని వారికి ఇండ్ల స్థలాలను ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి శ్రీనివాస్, ప్రొఫెసర్ వెంకటనారాయణ, ప్రొఫెసర్ రమ, జాక్ నాయకులు సోమ రాంమూర్తి, డాక్టర్ జగదీష్, డాక్టర్ జే.ఉదయ్‌సింగ్, ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ వీఎం.జయుడు, పాల్గొన్నారు.

కోదండరామ్‌కు ఘన స్వాగతం...వినతులు, సన్మానాలు..

ఈ కార్యక్రమానికి ముందు టీజేఏసీ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ కోదండరామ్‌ను వరంగల్ రోడ్డులోని అయ్యప్ప గుడి వద్ద స్వాగతం పలికారు. ఊరేగింపుగా మేయిన్ రోడ్డు మీదిగా అంబేద్కర్ సెంటర్‌కు చేరుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అక్కడి నుంచి సదస్సుకు చేరుకొని అమరవీరుల స్తూపం వద్ద నివాళ్లర్పించారు. అనంతరం పలు సంఘాలు కోదండరామ్‌ను ఘనంగా పుష్పగుచ్ఛాలతో సన్మానం చేశారు. దార్ల రమాదేవి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజనీకిషన్ దంపతులు పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో సన్మానించారు.

'సారంగపాణి' ఆశయాలను కొనసాగించాలి

సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు జి రాములు



నవతెలంగాణ-వరంగల్

ప్రజా పోరాటాలను, కార్మికవర్గ పోరాటాలను మిళితం చేసి అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించి అన్ని వర్గాల ప్రజలను ఐక్యం చేసిన నాయకుడు సుతారి సారంగపాణి అని ఆయన ఆశయాలను కొనసాగించాలని సీపీఐ (ఎం) రాష్ట్ర నాయకులు జి రాములు అన్నారు. ఆదివారం ఖిలా వరంగల్‌లో సూతారి సారంగపాణి సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1992లోనే కొత్త మిల్లులో గుమస్తాగా పనిచేస్తూ గ్రెయిన్ మార్కెట్ బీటీ బజార్‌లోని గుమస్తాలను, కార్మికులను ఐక్యం చేసి కార్మికుల హక్కుల కొరకు పోరాడారని గుర్తు చేశారు. గీసుకొండ మండలంలో వ్యవసాయ కార్మిక ఉద్యమాలను ముందుకు నడిపారని, మహిళా కూలీను ఐక్యం చేసి వారికి కూలి రేటు పెరగాలని, పేదలకు భూమి పంచాలని పోరాడారని అన్నారు. విప్లవ రంగంలో కొప్పుల ఎల్లయ్య, సుత్తారి సారంగపాణి, గడ్డం రమేష్, ఇనుముల శ్రీను సీపీఐ (ఎం) నిర్మాణానికి మొట్టమొదటి పునాది వేశారన్నారు. అనంతరం ఆ పార్టీ సీనియర్ నాయకులు వాసుదేవరెడ్డి, జిల్లా కార్యదర్శి రంగయ్య మాట్లాడుతూ సుతారి సారంగపాణి కమ్యూనిస్టు కార్యకర్తగా, నాయకుడిగా పార్టీ ఇచ్చిన అనేక పోరాటాలని ముందుకు తీసుకెళ్లారని ఆయన సేవలను కొనియాడారు. తర్వాత 38వ డివిజన్ కార్పొరేటర్ పల్లం రవి, బైరబోయిన ఉమాయాదవ్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు తీగల జీవన్, సీఐటీయూ మాజీ జిల్లా కార్యదర్శి గడ్డం రమేష్, గజ్జల శ్రీనివాస్, ఇనుముల మల్లేశం, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు నలిగంటి రత్నమాల మాట్లాడుతూ ఖిలా వరంగల్ స్థానిక సమస్యల పరిష్కారంలో సారంగపాణి పాత్ర ఎంతో కీలకమైందని కొనియాడారు.ఈ సంస్మరణ సభలో ఏరియా కార్యదర్శి పిట్ట మహేందర్ అధ్యక్షత వహించగా నాయకులు సింగారపు బాబు, ఏరియా కమిటీ సభ్యులు నాగపురి వెంకటేశ్వర్లు, ఎనుకంటి రాజు, కాంపల్లి అరున్, పసునూటి వేణు, ఎల్లయ్య, సారంగపాణి, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తిరుపతి, శ్రీలత, సుజాత, రేణుక పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలకు సిద్ధం

సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు అరురి కుమార్



నవతెలంగాణ-వరంగల్

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాలని ఎండగట్టేందుకు ఉద్యమాలకు సిద్ధమవుదామని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఆరూరి కుమార్ అన్నారు. రఘునాథ్ కాలనీ సీపీఐ(ఎం) కార్యాల యం లో సీపీఐ(ఎం) బీ-2, శాఖ మహాసభ సీనియర్ నాయకులు భారతపు వీరాస్వామి అధ్యక్షతన నిర్వహించారు. మహాసభ ప్రారంభానికి ముందు సీతారాం ఏచూరి, సితార సారంగపాణికి సంతాపం తెలుపుతూ నివాళులర్పించారు. అనంతరం అరూరి కుమార్ మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారానికి సీపీఐ (ఎం) ప్రజా పోరాటాల ద్వారానే పరిష్కరించుకోవచ్చన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజలకు తీవ్రమైన సమస్యలు తెచ్చిపెడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. దాంతో పాటు మతోన్మాద ఎజెండాలతో ప్రజల మధ్య చిచ్చులు పెట్టి పనికి ఒడిగాడుతున్న తరుణాన్ని ప్రజలు ప్రజా పోరాటాలతో తిప్పుకొట్టాలని పిలుపు నిచ్చారు. ప్రజా పోరాటాలలో ప్రజలంతా కలిసి రావాలని, ప్రజల్ని చైతన్యం చేసేలా కార్యకర్తలు మరింత బాధ్యతగా ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జోన్ కమిటీ సభ్యులు కొలోజు రమేష్, దామెర శ్రీనివాస్, పులుమటి శివ, సూరం కుమారస్వామి, ఆనరాశి శంకర్, సంగ సురేందర్, గుండా సత్యనారాయణ, బనక రామకృష్ణ, బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

. అంతరం నూతన శాఖ కార్యదర్శిగా పులుమాటి శివను సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలో జగ్గన్నపేట ఆశ్రమ పాఠశాల ప్రతిభ

నవతెలంగాణ-ములుగు

రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ ఛాంపియన్షిప్ పోటీల్లో జగ్గన్నపేట ఆశ్రమ పాఠశాల విద్యార్థులు పాల్గొని మెడల్స్ సాధించగా వారిని అమేజర్ రెజ్లింగ్ అసోసియేషన్, అధ్యాపక బృందం ఆదివారం మెడల్స్ సాధించిన విద్యార్థులను అభినందించారు. ఎస్జిఎఫ్ గేమ్స్ రాష్ట్రస్థాయి రెజ్లింగ్ ఛాంపియన్షిప్ పోటీల్లో మండలంలోని జగ్గన్నపేట ఆశ్రమ పాఠశాల బాలికలు అండర్-17 49 కేజీ విభాగంలో జె ప్రవళిక సిల్వర్ మెడల్ 53 కేజీల విభాగంలలో సాధించారు. ఎం సింధుజ బ్రాంచ్ మెడల్ అండర్- 14 విభాగంలో, కె లక్ష్మీ భవాని బ్రాంచ్ మెడల్ సాధించారు. వారిని ములుగు జిల్లా అమెజర్ రెజ్లింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నూనెటి శ్యామ్ యాదవ్, స్కూలు హెచ్ఎం విజయలక్ష్మి, కోచ్ సతీష్, జాయింట్ సెక్రెటరీ నాగభూషణ్, ట్రెజరర్ వంక రామచందర్ విద్యార్థులను అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.



నేడు 'మోహన్‌రెడ్డి' సంతాప సభ

నవతెలంగాణ-గోవిందరావుపేట

సీపీఐ(ఎం) సీనియర్ నాయకుడు బద్దం మోహన్ రెడ్డి సంతాప సభను నేడు నిర్వహించనుండగా పార్టీ సభ్యులు, కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి తీగల ఆగిరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసన కార్యకర్తల సమావేశంలో ఆగిరెడ్డి మాట్లాడుతూ సోమవారం మండలంలోని పసర గ్రామంలో మోహన్‌రెడ్డి స్వగృహంలో సంతాప సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని తెలిపారు. ఈ సమావేశంలో పసర పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కడారి నాగరాజు, సీనియర్ నాయకులు,స్థానియ నాయకులు అంబాల పోషాలు, బీరెడ్డి సాంబశివ, గొంది రాజేష్, సోమల్లారెడ్డి, పొదిల చిట్టిబాబు, సామ మహేష్, పల్లపురాజు, మంచోజు బ్రహ్మాచారి పాల్గొన్నారు.



మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలం బీరెల్లి గ్రామానికి చెందిన మంతెన సందీప్ ఇటీవల మనస్థాపంతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకోగా, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆదివారం సందర్శించి, పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగాకాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ బెజ్జూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మృతుడి దశదినకర్మకు 50 కేజీల బియ్యం, రూ.5000 నగదు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంతెన సందీప్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ చైర్మన్ పాక సాంబయ్య, మాజీ ఎంపిటిసి ఇర్సవడ్ల భవాని నారాయణరావు, పిఎసిఎస్ డైరెక్టర్ కాయితి లింగచారి, మండల నాయకులు వంగరి సదానందం, మాజీ సర్పంచ్లు బెజ్జూరి శ్రీనివాస్, ముజఫర్ హుస్సేన్, స్థానిక నాయకులు దాయ వెంకటేశ్వర్లు(కోడి), శివ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
సోమవారం అక్టోబర్ 07, 2024

సంక్షిప్త వార్తలు...





ఆకాశవాణి వ్యాఖ్యాతల సంఘం కమిటీ ఎన్నిక

రెండోసారి అధ్యక్ష, కార్యదర్శులుగా

డాక్టర్ మోటె చిరంజీవి,అర్షం సదానందం ఎన్నిక

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

ఆకాశవాణి వరంగల్ జిల్లా వ్యాఖ్యాతల నూతన సంఘాన్ని ఆదివారం హనుమకొండలోని పబ్లిక్ గార్డెన్‌లోని నేరెళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణంలో ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకులుగా డాక్టర్ పసుల ఎల్లయ్య వ్యవహరించగా నూతన అధ్యక్షుడుగా డాక్టర్ మోటె చిరంజీవి, ప్ర ధాన కార్యదర్శిగా అర్షం సదానందం, కోశాధికారిగా డాక్టర్ పి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా గాదె శ్యామ్, బి చైతన్య, సి స్వప్న, సహాయ కార్యదర్శులుగా ఎం స్రవంతి, కే రామకృష్ణచారి, గౌరవ అధ్యక్షులుగా పల్లె నాగేశ్వరరావు,గౌరవ సలహాదారులుగా డాక్టర్ పి ఎల్లయ్య, డాక్టర్ మగ్దూం, వాణి శ్రీ, కృష్ణ, డి చంద్రశేఖర్‌రావు, ప్రచార కార్యదర్శులుగా సందెల కిషోర్, గడ్డం శోభారాణి, సాంస్కృతిక కార్యదర్శులుగా బి సుమలత, జె శ్రీనివాస్, సమన్వయకర్తలుగా కే భాగ్య, జీ వాణి, కార్యవర్గ సభ్యులుగా ఎం శ్యామల, జి స్వాతి, సంధ్యారాణి, సతీష్ ఎన్నికయ్యారు. రెండవసారి ఏకగ్రీవంగా అధ్యక్షులుగా డాక్టర్ మోటె చిరంజీవి, ప్రధాన కార్యదర్శి అర్షం సదానందం ఎంపికైనందుకు అసోసియేషన్ బాధ్యులు అభినందనలు తెలిపారు.

రెడ్డి సంఘం జిల్లా జనరల్ సెక్రెటరీగా కట్ట రఘుపాల్ రెడ్డి నియామకం

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

హనుమకొండ జిల్లా రెడ్డి సంఘం జిల్లా జనరల్ సెక్రెటరీగా కట్ట రఘుపాల్ రెడ్డి నియామకమయ్యారు. హంటర్ రోడ్డు లోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో రెడ్డి సంఘం సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోపు జైపాల్ రెడ్డి చేతుల మీదుగా రగుపాల్‌రెడ్డిని నియామకం చేశారు. అనంతరం రఘుపాల్‌రెడ్డిని రెడ్డి సంఘం జిల్లా నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా రఘుపాల్ రెడ్డి మాట్లాడుతూ... తన నియమానికి సహకరించిన సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోపు జైపాల్ రెడ్డి, హనుమకొండ జిల్లా ప్రెసిడెంట్ అర్జున్ రెడ్డికి తన నియమానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. రెడ్డి సంక్షేమ సంఘం బలోపేతానికి, అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో హసనపర్తి రెడ్డి సంఘం మండల అధ్యక్షులు వీసం సురేందర్‌రెడ్డి, ఎల్కతుర్తి మండల అధ్యక్షులు గూటం జోగి రెడ్డి, వివిద మండల రెడ్డి సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సద్దుల బతుకమ్మకు ఏర్పాట్లు

నవతెలంగాణ-దామెర

దామెర మండలంలోని ఒగ్లులాపూర్ గ్రామంలో మహిళలు సద్దుల బతుకమ్మ ఆడే ఆట స్థలాన్ని ఆదివారం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ట్రాక్టర్‌తో చదును చేసి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి నరేష్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ ఎంపీపీ పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని సాధోనిపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్, బీఆర్ఎస్ మాజీ గ్రామశాఖ అధ్యక్షులు జంగా సమ్మయ్య మాతృమూర్తి సాంబలక్ష్మి అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందారు. ఆదివారం ఆమె భౌతికకాయానికి మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట మాజీ వైస్ ఎంపీపీ రామ్ శెట్టి లత లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ లు పొడమేకల మమత సంపత్, అరికిల్ల ప్రసాద్, బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు మారెపల్లి మోహన్, గ్రామశాఖ అధ్యక్షులు పాపయ్య, మాజీ వార్డ్ మెంబర్ సంతోష్, నాయకులు కరుణ్ బాబు పాల్గొన్నారు.

70 వేల ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ - శాయంపేట

మండలంలోని వసంతాపూర్ గ్రామంలోని బాపూజీ పురుషుల పొదుపు సంఘం సభ్యుడు ఆకునూరి రమేష్ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతిచెందాడు. బాధిత కుటుంబానికి సామూహిక నిధి, విపత్ సహాయం, అభయ నిధి కింద రూ.70 వేల నగదును ఆదివారం సంఘ సమితి అధ్యక్షులు ఎండి ఉస్మాన్ అందజేశారు. ముందుగా రమేష్ చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ప్రేమ్ సాగర్, మల్లాజీ, పాపారావు, విజయరావు, లింగమూర్తి, రాజేశ్వర్, విద్యాసాగర్, అమరేందర్, బాపూరావు, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పరామర్శ

నవతెలంగాణ - ఐనవోలు

మండలం కక్కిరాలపెల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు రావుల రవికుమార్ నాయనమ్మ వెంకటమ్మ ఇటీవల మృతిచెందారు. ఆదివారం బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు రాయపురం సాంబయ్య, పోలేపల్లి బుచ్చిరెడ్డి, జి భాస్కర్, యాకర సాంబయ్య శ్రీనివాస్‌గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షులు పైండ్ల సంపత్, ఆరూరి అశోక్, ఇల్లందుల సారయ్య తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ -హసన్‌పర్తి

హసన్‌పర్తి మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో ముగ్గురు మృతిచెందారు. బాధిత కుటుంబ సభ్యులను మల్లారెడ్డిపల్లి మాజీ ఉపసర్పంచ్ యుగంధర్ యాదవ్ ఆదివారం పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఒక్కో కుటుంబానికి 50కిలోల బియ్యం అందజేశారు. మృతి చెందిన వక్కల ఉప్పలమ్మ, వక్కల సమ్మయ్య కుక్కమూడి ప్రమీల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డిపల్లె గ్రామ యూత్ నాయకులు పాల్గొన్నారు.

సమాజానికి నాగరికత నేర్పిందే పద్మశాలీలు

అఖిల భారత పద్మశాలి సంఘం

నవతెలంగాణ -హసన్‌పర్తి

సమాజానికి నాగరికతను నేర్పింది పద్మశాలీలే అని అఖిల భారత పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్నాల నరేందర్ అన్నారు. ఆదివారం హసన్‌పర్తి మండలం పెగడపల్లి గ్రామంలో పద్మశాలి కమ్యూనిటీ హాల్ షెడ్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ పద్మశాలి కులస్తులు రానున్న రోజుల్లో రాజకీయంగా చైతన్యవంతులు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రామ యూత్ కమిటీ అఖిల భారత పద్మశాలి సంగం రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర ఉపాధ్యక్షులు నరేందర్ మాట్లాడుతూ పద్మశాలి కులస్తులు రాజకీయ రంగంలో వెనుకబడి ఉన్నారని, రానున్న రోజుల్లో అన్ని రంగాల్లో రాణిస్తూ రాజకీయంగా ఎదుగుదల చూపాలని కోరారు. చేనేత రంగ అభివృద్ధి, పద్మశాలీల సంక్షేమానికి ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ చూపాలని డిమాండ్ చేశారు. ఇవాళ పెగడపల్లి గ్రామ పద్మశాలీల చందాలతో కుల షెడ్డును ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని అన్నారు. పెగడపల్లి గ్రామ యూత్ కమిటీని జిల్లా అధ్యక్షులు ఆనందం అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తవుటం రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కేదాసి వెంకటేశ్వర్లు, యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కందికట్ల ప్రశాంత్, ఉపాధ్యక్షులు నల్ల సత్యం, వెంగళ వేణుగోపాల్, జిల్లా ఆర్గనైజర్ తుమ్మ రమేష్, ప్రచార కార్యదర్శి పులికంటి రాజేందర్, గ్రామశాఖ ఉపాధ్యక్షులు కనుకుంట్ల లింగమూర్తి, ధర్మవీర్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, ఆర్గనైజర్ రాజేందర్,

నాగార్జునలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ - శాయంపేట



మండలంలోని గట్లకానిపర్తి గ్రామంలోని నాగార్జున హైస్కూల్లో 2005 - 06 లో 10వ తరగతి చదువుతున్న పూర్వ విద్యార్థులు 18 ఏళ్ల తర్వాత ఆదివారం పాఠశాలలో ఒకే వేదిక గా కలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ విద్యార్థులు పరిచయ కార్యక్రమం చేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు బోధించిన పాఠశాల కరస్పాండెంట్ గుర్రం అశోక్, ప్రధానోపాధ్యాయులు గడ్డం రమేష్, ఉపాధ్యాయులు పడిదెల సుమన్, వలుగుల ధనంజయ, బుర్ర రాజశేఖర్, యుగంధర్ రజనీ, శైలజలను శాలువా, మెమెంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు లోకేష్, సన్నీ, ప్రవీణ్, రాజేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

ఎల్ఐసీ ప్రయివేటీకరణకు బీజేపీ పూనుకోవడం శోచనీయం

- వరంగల్ ఎంపీ కడియం కావ్య
- 24ఏండ్లుగా సవాళ్లు అధిగమించి ఎల్ఐసీ అభివృద్ధి
- ఎస్‌సిజెడ్ఐఈఎఫ్ ప్రెసిడెంట్ పి సతీశ్
- ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ వరంగల్ డివిజన్ 38వ వార్షిక మహాసభ జయప్రదం



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

'దేశ ప్రజలకు మౌలిక వసతులను కల్పించడానికి, కేంద్ర ప్రభుత్వానికి పెట్టుబడులను సమకూర్చడంలో ఎల్ఐసీ ఎతో చేయూతనిస్తుంది. ప్రజల సొమ్ము ప్రజల సంక్షేమానికే వినియోగిస్తున్న ఏకైక ప్రభుత్వ రంగ జాతీయ బీమా సంస్థ కేవలం ఎల్ఐసీ మాత్రమే. ఇలాంటి బంగారు బాతులాంటి జీవిత బీమా సంస్థను ప్రైవేటు పరం చేయాలని, ఐపీఓ ద్వారా వాటాలను విక్రయించేందుకు కేంద్ర బీజేపీ ప్రభుత్వం చర్యలకు పూనుకోవడం శోచనీయం.' అని వరంగల్ ఎంపీ కడియం కావ్య అన్నారు. ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్(ఏఐఐఈఏ) వరంగల్ డివిజన్ 38వ వార్షిక మహాసభ డివిజన్ అధ్యక్షుడు బి శ్రీహరి అధ్యక్షతన ఆదివారం హనుమకొండలోని స్థానిక డివిజనల్ ఆఫీసు ప్రాంగణంలో జయప్రదంగా నిర్వహించారు. వరంగల్ డివిజన్ పరిధి 13 బ్రాంచ్ యూనిట్‌లకు చెందిన సుమారు 180మంది డెలిగేట్స్ పాల్గొన్నారు. ఎస్‌సిజెడ్ఐఈఎఫ్ ప్రెసిడెంట్ పి సతీశ్ హాజరై సభను ప్రారంభించగా ఏఐఐఈఏ అరుణ పతాకాన్ని శ్రీహరి ఆవిష్కరించారు. అనంతరం అమరవీరుల స్థూపం వద్దకు చేరుకుని శ్రద్ధాంజలి ఘటించి సభాస్థలిలో సమావేశమయ్యారు. ముందుగా ఐసీటీయూ వరంగల్ డివిజన్, ప్రధాన కార్యదర్శి ఎం ప్రభాకర్ స్వాగతోపన్యాసం చేశారు. వార్షిక ప్రారంభ సభకు ముఖ్య అతిథిగా వరంగల్ ఎంపీ కడియం కావ్య హాజరై ప్రసంగించారు. ఎల్ఐసీ పరిరక్షణ కోసం ఉద్యోగులు చేస్తున్న అవిశ్రాంత పోరాటాన్ని కొనియాడారు. ఏఐఐఈఏ చేసే ఉద్యమాలకు బాసటగా నిలుస్తామని తెలిపారు. అవసరమైతే కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వాన్ని కూడా ఎల్ఐసీ సంస్థకు అండగా నిలబడాలని కోరుతానని హామీ ఇచ్చారు.

అనంతరం సతీష్ మాట్లాడుతూ... జీవిత బీమా వ్యాపారంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆహ్వానించడం మూలంగా దేశంలో సుమారు 24 ప్రైవేట్ జీవిత బీమా కంపెనీలు ఏర్పడ్డాయన్నారు. వీటికి ప్రోత్సాహం, ఆసరా ఇచ్చేలా కొన్ని పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలు ఎల్ఐసిపై దుష్ప్రచారం చేస్తున్నాయన్నారు. కానీ, గడిచిన 24 సంవత్సరాల నుండి ఊహించలేని అభివద్ధిని ఎల్ఐసీ సాధించిందని అన్నారు. ఉక్రెయిన్, పాలస్తీనా, ఇజ్రాయిల్ యుద్ధాలు కేవలం సామ్రాజ్యవాద ఉద్దేశంతో జరుగుతున్నాయని తెలిపారు. అమెరికా తన సామ్రాజ్యవాదాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని తన ఆధిపత్యాన్ని సాగించాలనే కుటిల పన్నాగం తోనే యుద్ధాలు ఆవిర్భవించాయని పేర్కొన్నారు. ఇవి మతాల ప్రాతిపదికన జరుగుతున్న యుద్ధాలని భావించి, మత విద్వేషపు భావావేషాలకు లోను కావద్దని హితవు పలికారు. దేశంలో ప్రస్తుతం కొనసాగుతున్న పాలనలో కూడా ఇలాంటి విధానాన్నే అవలంభిస్తుందన్నారు. ఎల్ఐసి షేర్ ధర క్షీణతకు, ఎల్ఐసి సంస్థ పర్ఫార్మెన్స్‌కు, పెరుగుతున్న ఎల్ఐసి ఆస్తుల విలువకు ఎటువంటి పొంతన లేకుండా పరిణామాలు సంభవిస్తున్నాయన్నారు. ఇటువంటి తరుణంలోనే ఉద్యోగులుగా వీటిని తిప్పి కొట్టేందుకు సంఘటితమై ఐక్య పోరాటాలను నిర్మించుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రాబోవు సార్వత్రిక ఎన్నికలలో మతతత్వ విధానాలు అవలంభించే, ప్రభుత్వ రంగ సంస్థలను పెట్టుబడిదారీ వర్గానికి అప్పజెప్పాలని చూసే రాజకీయ పార్టీలను గద్దెదించాలని అన్నారు. ఎల్ఐసి సంస్థ ఉద్యోగులకు మెరుగైన వేతన సవరణ సాధించే దిశగా అన్ని సంఘాలని కలుపుకొని పోరాడాలన్నారు. ఏఐఐటీఏ ట్రెజరర్ బిఎస్ రవి మాట్లాడుతూ... ఎల్ఐసీ ఎంతో అభివద్ధి సాధించిందని, ఉద్యోగులకు మెరుగైన వేతన సవరణ పొందాల్సిన అవసరం ఉంది. ఉద్యోగుల సంఖ్య రోజురోజుకు తగ్గిపోతున్నదని,అన్ని క్యాడర్లలో రిక్రూట్మెంట్ చేపట్టాలని కోరారు.

అనంతరం ట్రెజరర్ ఆర్ శ్రీనివాసన్, ఎస్సీ జెడ్ఐఇఎఫ్ సంయుక్త కార్యదర్శి మాట్లాడుతూ.. ఎల్ఐసిలో పాలసీదారుల సేవలో ట్రేడ్ యూనియన్లు చాలా కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. పాలసీ దారులకు వాటాదారులకు మరింత మెరుగైన సేవలు అందించుటకై మహాసభలు తీర్మానం చేసుకొని ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను ఎదుర్కొనేందుకు ఐక్య వేదికలు ఏర్పరచుకొని, ఇతర జాతీయ కార్మిక సంఘాలను కలుపుకొని, ఉద్యమ బాట పట్టాలని పిలుపునిచ్చారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన వరంగల్ డివిజనల్ సీనియర్ మేనేజర్ సుబ్రమణియన్ మాట్లాడుతూ... ఉద్యోగులందరూ ఎల్ఐసి అభివద్ధికి పాటుపడాలని తెలిపారు. ఎం ప్రభాకర్ నాయకత్వంలో ఐసిఈయు వరంగల్ డివిజన్ వినూత్న రీతిలో కార్యక్రమాలు చేపట్టి అందరికీ ఆదర్శప్రాయంగా నిలుస్తుందని ప్రశంసించారు. అనంతరం శ్రీహరి వందన సమర్పణతో వార్షిక మహాసభ విజయవంతంగా ముగిసింది. ఐసీఈయూ వరంగల్ డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎం ప్రభాకర్, నివేదికను, ఐసీఈయువరంగల్ డివిజన్ కోశాధికారి రేష్మ నివేదికను సమర్పించగా సభా ప్రతినిధులు ఆమోదించారు. ఈ మహాసభలో వరంగల్ పెన్షనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి భాస్కర్, ఎల్ఐ ఏఎఫ్ఐ వరంగల్ డివిజనల్ అధ్యక్షులు పులి సుధాకర్, ఐసిఈయూ వరంగల్ డివిజన్, జాయింట్ సెక్రటరీలు కే నాగభూషణం, ఏ చంద్రశేఖర్, ఉమెన్ కన్వీనర్ సిహెచ్ మాధవి, తదితరులు పాల్గొన్నారు.

2024-25కు నూతన కార్యవర్గం ఎన్నిక

అనంతరం ఐసీఈయూ వరంగల్ డివిజన్ 2024-2025కు గాను నూతన కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రెసిడెంట్‌గా బి శ్రీహరి, వైస్ ప్రెసిడెంట్‌గా జె తిరుమలరావు, ప్రధాన కార్యదర్శిగా ఎం ప్రభాకర్, సంయుక్త కార్యదర్శులుగా కే నాగభూషణం, ఏ చంద్రశేఖర్, కోశాధికారిగా రేష్మను ఎన్నుకున్నారు.

ప్రయివేట్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి : టీఏపీటీఏ

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

రాష్ట్రంలోని ప్రయివేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ప్రయివేట్ ఉపాధ్యాయుల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వమే పరిష్కరించాలని తెలంగాణ ఆల్ ప్రయివేట్ టీచర్స్ అసోసియేషన్(టీఏపీటీఏ) వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు చందూలాల్ నాయక్ చౌహన్ కోరారు. అంతర్రాష్ట్రీయ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం హనుమకొండ నయీమ్‌నగర్ లోని వాగ్దేవి కాలేజీ ఆడిటోరియంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార అవార్డులు ప్రధానోత్సవ కార్యక్రమం చేపట్టారు.

ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ నాయకులు విష్ణు వర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం దాదాపు 280 మంది ఉపాధ్యాయులకు అవార్డుల, మెమొంటోలు అందజేసి సత్కరించారు. 300మందికి ప్రమాద బీమా కార్డులను చందూలాల్ నాయక్ చౌహన్ అందజేసి మాట్లాడారు. 15 సంవ త్సరాల నుండి ప్రైవేట్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధనకు పోరాడుతున్నట్టు చెప్పారు. ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా కూడా ప్రైవేటు ఉపాధ్యాయులను గుర్తించడం లేదని అన్నారు. టిఏపిటిఏ గుర్తించి మూడు సంవత్సరాల నుండి ప్రై వేటు ఉపాధ్యాయులకు రాష్ట్రీయ ఉత్తమ ఉపాధ్యా య అవార్డులను అందిస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేటు ఉపాధ్యాయులను గుర్తించి వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు.



1935వలో స్థాపించిన హిందీ ప్రచార సభ విద్వాన్ సర్టిఫికేట్‌ను జారీ చేసిందని, ఇది హెచ్‌పిటి రాయడానికి చెల్లుబాటయ్యేదని, ఆ హిందీ విద్వాన్ పూర్తి చేసిన వారు హిందీ పండిట్ ట్రైనింగ్ చేశారని తెలిపారు. డీఎస్సి, టీఆర్టీ రాయడానికి అర్హులైన వారిని 2014 నుండి డీఎస్సి,టీఆర్టీ రాయడానికి అనుమతించడం లేదని, వారికి అనుమతి ఇవ్వాలని కోరారు. భాషా ఉపాధ్యాయుల కోసం పేపర్-3 పెట్టి టెట్ నిర్వహించి కటాఫ్ మార్కులు తగ్గించాలని కో రారు. ఓసి అభ్యర్థులకు 60 శాతం నుండి 50 శాతం, బీసీ అభ్యర్థులకు 50శాతం నుండి 40శాతం, ఎస్సి, ఎస్టి అభ్యర్థులకు 40శాతం నుండి 30 శాతం వెయిటేజీ ఇవ్వాలని కోరారు. ప్రైవేట్ పాఠశాలల జీవో-4 అమలు చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలు అమలు చేయాలని, తెలంగాణ ఆల్ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్‌కు భవనం కేటాయించాలని కోరారు. అనంతరం కేయూ అసిస్టెంట్ ప్రొఫెసర్ తిరునాహరి శేషు మాట్లాడుతూ... ప్రైవేటు ఉపాధ్యాయులు, అధ్యాపకుల సమస్యలు పరిష్కరిం చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎంజీఎం హెచ్ఐవీ యాక్టివిటీ డాక్టర్ కీర్తి సతీష్ కుమార్, సామాజికవేత్త మొహమ్మద్ జాఫ్రా, మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు రాపర్తి సుజాత, మహిళా ఉపాధ్యక్షురాలు అస్మా బేగం, ఉపాధ్యక్షులు వల్లాల ముకుంద, మేడి ప్రభాకర్, జనగాం ప్రవీణ్, చంద్ర మోహన్ తదితరులు పాల్గొన్నారు.



వయోవృద్ధులను చిన్నపిల్లలతో సమానంగా చూసుకోవాలి : ఎంపీ కడియం కావ్య

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

వయోవృద్ధులను చిన్న పిల్లలతో సమానంగా చూసుకో వాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. కాజీపేట రెహ్మత్ నగర్ లోని సీఎస్ఐ చర్చి 77సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం ఏర్పాటు చేసిన వయోవృద్ధుల సన్మాన కార్యక్రమానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వయోవృద్ధులను శాలువాలతో సత్కరించారు. అనంతరం దేవి నవరాత్రి ఉత్సవాలలో భా గంగా రెహ్మత్‌నగర్‌లో ఏర్పాటు చేసిన దుర్గా మాత అమ్మ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సం దర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వారి తల్లిదం డ్రులను, వయో వృద్ధులను చిన్న పిల్లల మాదిరిగా జగ్రత్తగా చూసుకోవాలని అన్నారు. ఆరోగ్య సమస్యలతో బాధపడే వారిని మరింత శ్రద్ధగా చూసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరూ సుభిక్షంగా ఉండాలని ఆకాం క్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మెన్‌గా బీరం సునంద సుధాకర్‌రెడ్డి



నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు మండలం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా గుడెప్పహడ్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ బీరం సునంద సుధాకర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈమె 2001 నుండి 2006 వరకు గుడెప్పహడ్ సర్పంచ్‌గాను ,2006 నుంచి 2011 వరకు ఆత్మకూరు మండల ఎంపీపీ గాను పనిచేశారు. తర్వాత కాంగ్రెస్ పార్టీలో వివిధ పదవులు నిర్వహించారు. బాధ్యత యుతంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆదేశాల అనుగుణంగా పని చెసి నందుకు గాను కాంగ్రెస్ పార్టీ ఆమెకు సముచిత స్థానం కల్పించింది. నేడు ఆత్మకూరు మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితుల య్యారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన పదవికి సహకరించిన పర కాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కే నాగరాజుకు కృత జ్ఞతలు తెలిపారు. మార్కేట్‌ను అభివద్ధి పథంలో నడిపిస్తూ రైతులకు న్యాయం చెస్తానని తెలిపారు.

ఆత్మకూర్ మార్కెట్ డైరెక్టర్‌గా రాజీవ్ గాంధీ

నవతెలంగాణ -హసన్‌పర్తి



ఆత్మకూర్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్‌గా హసన్ పర్తి మండలం సీతంపేట గ్రామానికి జాడి రాజీవ్ గాంధీ నియమితులయ్యారు. ఆత్మకూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాజీవ్ గాంధీ 20 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కొరకు వివిధ స్థాయిలలో సేవలు చేశారు. ఆయన సేవలను గుర్తించి కాంగ్రెస్ అదిష్టానం ఆయనను డైరెక్టర్‌గా నియమించింది. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్యకాంగ్రెస్ నాయకులు పింగిలి వెంకట్ రెడ్డి, తోకల లక్ష్మారెడ్డి, హసన్ పర్తి మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్‌రెడ్డి, హసన్ పర్తి మండల కాంగ్రెస్ నాయకులకు రాజీవ్‌గాంధీ ధన్యవాదాలు తెలిపారు.



కాస్పియన్ బిజీ -11 పత్తి పంట క్షేత్ర ప్రదర్శన

నవతెలంగాణ - ఆత్మకూర్

రైతులు మేలైన విత్తనాలు ఎంచుకొని అధిక దిగుబడులు పొందాలని కాస్పియన్ సీడ్స్ సేల్స్ ఆఫీసర్ అదరసాని రాజేశ్వరరావు అన్నారు. కాస్పియన్ సీడ్స్ మార్కెటింగ్ హెడ్ కొండేటి తిరుపతిరెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం మండలంలోని అక్కంపేట గ్రామంలో బొడ్డు రాజు రైతు చేనులో కాస్పియన్ సీడ్స్ 414 బిజీ-2 పత్తి చేనుపై రైతు క్షేత్ర ప్రదర్శన చేపట్టారు. వివిధ గ్రామాల నుంచి సుమారు 129 మంది రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాస్పియన్ 414 అనే పత్తి రకం తొందరగా క్రాప్‌కు వచ్చి అధిక దిగుబడి వస్తుందని అన్నారు. చీడపీడలను సమర్థవంతంగా తట్టుకుంటుందన్నారు. కార్యక్రమంలో మార్కెటింగ్ రిప్రజెంట్స్ లక్ష్మణ్, లక్ష్మీనారాయణ, అలాగే సబ్ డీలర్లు నరేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఘనంగా ఓరుగల్లు వాకర్స్ అసోసియేషన్ తృతీయ వార్షికోత్సవం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఓరుగల్లు వాకర్స్ అసోసియేషన్ తతీయ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం హనుమకొండ హౌసింగ్ బోర్డ్ కాలనీలోని అసోసియేషన్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షులు పేరుకారి శ్రీధర్‌రావు హాజరై మాట్లాడారు. మెరుగైన ఆరోగ్యానికి నడక, వ్యాయామంతోపాటు సమతుల్య ఆహారం తీసుకోవాలని సూచించారు. తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో మూడేండ్లుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కోవిడ్ కాలంలో బాధితులకు నిత్యావసర సరుకులు అందించామని, మహిళా దినోత్సవ వేడుకలు, వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహించినట్టు చెప్పారు. అనంతరం సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ మాట్లాడుతూ... మిల్లెట్స్ ఆహారాన్ని అలవర్చుకోవాలని కోరారు. అనంతరం ఇటీవల పదవీ విరమణ పొందిన సమకాలిక రచయిత డాక్టర్ చిందం రవీందర్‌ను, జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీతలు ఆకుల సరిత, ఓమా ప్రకాష్, ఎరబాటి కిరణ్మయిని, ఇతర ఉపాధ్యాయులను సన్మానించారు. ఈకార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ



మాధవ పెద్ది రమేష్‌రెడి, వైస్ ప్రెసిడెంట్ కనుకుంట్ల రవికుమార్, కోశాధికారి డాక్టర్ చిందం రవీందర్, డాక్టర్ ప్రవీణ్ కుమార్, వేణుగోపాలరావు, శ్రీ అభయాంజనేయ స్వామి కాలనీ కమిటీ జనరల్ సెక్రటరీ బోయినపల్లి దేవేందర్ రావు, వైస్ ప్రెసిడెంట్ రాంగోపాల్‌రావు, గుజ్జ కిషన్‌రావు, అమర్నాథ్ రెడ్డి, వినోద, తుమ్మ పిచ్చిరెడ్డి పెండ్లి మల్లారెడ్డి, నాంసాని చంద్రశేఖరరావు, అడ్వకేట్, జితేందర్ రావు, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ చేయకుండా పోస్టుల భర్తీ ద్రోహమే : ఎమ్మార్పీఎస్

నవతెలంగాణ-దామెర

ఎస్సీ వర్గీకరణ చేయకుండా టీచర్ పోస్టులను భర్తీ చేయడం మాదిగలకు ద్రోహం చేయడమే అవుతుందని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దె ల సుకుమార్‌మాదిగ అన్నారు. దామెర మండలంలోని పులకుర్తి గ్రా మంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి గోవింద్ రవికుమార్ మాదిగ అధ్య క్షతన ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్, ఎంపీఎస్, అనుబంధ సంఘాల ము ఖ్య సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. 30 ఏళ్ల పోరాటం ద్వారా సుప్రీంకోర్టు తీర్పుతో ఎస్సీ వర్గీకరణ సాధించుకుంటే ఆ ఫలాలు మాదిగలకు అందకుండా ముఖ్యమంత్రి కుట్ర చేస్తున్నారని అన్నారు. ఇంత అత్యవసరంగా టీచర్ పోస్టులను భర్తీ చేయడం ఎందుకని ప్రశ్నించారు. ఈ నెల 9న కలెక్టరేట్ ముట్టడి, నల్ల జెండాలతో భారీ ప్రదర్శన నిర్వహిస్తున్నామని, మాదిగ విద్యార్థులు నిరుద్యోగులు పెద్ద ఎత్తున రోడ్లమీదకు వచ్చి ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి స్వరాజ్ మాదిగ, ఎర్ర రామ్ మాదిగ, బొక్క రాజేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య సమస్యను పరిష్కరించాలి
సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్

నవతెలంగాణ-జనగామ



పట్టణంలోని 4వ వార్డు సాయినగర్, జ్యోతి నగర్ లోని పారిశుధ్య సమస్యను పరిష్కరించాలని సీపీఐ(ఎం) జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ డిమాండ్ చేశారు. ఆదివారం జనగామ పట్టణంలోని 4వ వార్డులో సాయినగర్, జ్యోతినగర్‌లో వార్డు సీపీఐ(ఎం) శాఖల మహాసభల నిర్వహించారు. ఈమహాసభలకు అధ్యక్ష వర్గంగా దూసరి అండాలు, బంధువుల కవితలు వ్యవహరించగా ముఖ్యఅతిథిగా జోగు ప్రకాష్ పాల్గొని మాట్లాడారు. జనగామ పట్టణంలోని 4వ వార్డులో పట్టణానికి చివరిగా ఉండటం వలన పారిశుధ్యం సరిగా లేదని, మోరీలు తీయడం లేదన్నారు. దీంతో దోమల సమస్య విపరీతంగా పెరిగిందిదని, వీధిలైట్లు సక్రమంగా వెలగడం లేవన్నారు. కాలనీలలో సీసీ రోడ్లు తవ్వి పూడ్చకపోవడంతో ఎక్కడికక్కడ గుంటలుగా మారి వాటిలో వర్షపు నీరు చేరుకొని ప్రజలకు ఇబ్బంది కలుగుతుందన్నారు. అయినప్పటికీని మున్సిపల్ పాలకమండలి, అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. పట్టణంలోని ఆయా వార్డులలో నెలకొని ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేకుంటే పట్టణ ప్రజలను సమీకరించి పెద్దఎత్తున ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) జనగామ పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం, కొమ్ము గళ్ళమని, పగిడిపల్లి బాలమణి, వరలక్ష్మి, భద్ర యాదమ్మ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అనంతరం నాలుగవ వార్డు సీపీఐ(ఎం) శాఖలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 4 వార్డు సీపీఐ(ఎం) ఒకటవ శాఖ కార్యదర్శిగా కొమ్ము గళ్ళ మని, సహాయ కార్యదర్శిగా దూసరి అండాలు, రెండవ శాఖ కార్యదర్శిగా పగిడిపల్లి బాలమణి, సహాయ కార్యదర్శిగా బొందుగుల కవితలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ముదిరాజ్ కుల సంఘం అధ్యక్షులుగా పులి మధుసూదన్ నియామకం

నవతెలంగాణ-నర్మెట్ట



గతంలో దాదాపు 30 సంవత్సరాల నుండి కుల పెద్దమనిషిగా ఇట్టబోయిన ఉపేందర్ తండ్రి రామస్వామి కుల సంఘానికి అనేక సేవలు అందించారు. ప్రస్తుతం తన వృత్తిరీత్యా సమయం కుల సంఘానికి కేటాయించడంలో లోటు ఉండడం వల్ల ప్రస్తుతం కుల సభ్యులందరూ కలిసి నూతన అధ్యక్షునిగా మరొకరిని నియమించాలని తీర్మానం చేయగా ఆదివారం పులి మధుసూదన్‌ని ఏకగ్రీవంగా పెద్దమనిషిగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా పులి మధుసూదన్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి నన్ను కుల పెద్దమనిషిగా నియమించినందుకు అన్నివేళలా అందరికీ అందుబాటులో ఉంటూ అన్ని కార్యక్రమాలలో పాల్గొంటూ మంచి వ్యక్తిత్వం తో అందరిని సమానంగా చూస్తూ నడుచుకుంటానని మరొకసారి ముదిరాజ్ కుల కులస్తులందరికీ హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.

కాళోజి వాకర్స్ స్ఫూర్తినివ్వాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

కాళోజీ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పట్టణ ప్రజలకు నిత్యం వాకింగ్ చేయ దానికి ప్రజలకు స్ఫూర్తిగా నిల వాలని కాళోజీ వాకర్స్ అసోసి యేషన్ గౌరవ అధ్యక్షులు డోలి సత్యనారాయణ అన్నారు. ఆదివారం కాళోజీ వాకర్స్ అసోసియేషన్ వార్షిక సమావేశం అధ్యక్షులు నామిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈసందర్భంగా వాకర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు అధ్యక్షులు డోలి సత్యనారాయణ, ముఖ్య సలహాదారు మైస నాగయ్యలు మాట్లాడుతూ కాళోజి వాకర్స్ అసోసియేషన్ 2012లో ఏర్పాటు చేయడం జరిగిందని ఇప్పటికి 12 వసంతాలు పూర్తి చేసుకుందన్నారు. అసోసియేషన్ ఏర్పడిన నాటినుండి ఆరోగ్యపరమైన అంశాల పైన అవగాహన కల్పించడంతోపాటు, అనేక సామాజిక సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాళోజి వాకర్స్ అసోసియేషన్ అనేక మంచి కార్యక్రమాలు నిర్వహిస్తూ బెస్ట్ వాకర్స్ అసోసియేషన్‌గా కొనసాగుతుందని, ఇక ముందు కూడా కాలేజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహించి కాళోజీ ఆశయాలను ముందుకు తీసుకునే విధంగా అసోసియేషన్ ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ ముఖ్య సలహాదారు మైస శ్రీనివాస్, కోశాధికారి సోమ విష్ణువర్ధన్, పెద్ది వెంకన్న, దేవుడి మధుసూదన్ రెడ్డి, గోనె శ్యామ్‌రావు, రావుల సతీష్‌రెడ్డి, మందాటి మధుసూదన్‌రావు, తోడేటి వెంకన్న, రాచకొండ ఉపేందర్, కోడెం శ్రీనివాస్, 150 మంది అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

కార్యదర్శిని వేధించిన వారిని వెంటనే అరెస్ట్‌చేయాలి

నవతెలంగాణ-కురవి

తెలంగాణ రాష్ట్రం అంబేద్కర్ యువజన సంఘం కురవి మండల అధ్యక్షులు ఇరుగు వెంకన్న అధ్యక్షతన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర కార్యదర్శి తప్పెట్ల వీరన్న విగ్రహానికి పూలమాలవేసి విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు దళిత రత్న కామ సంజీవరావు, విద్యావంతుల సిండికేట్ రాష్ట్ర కన్వీనర్ గూగుల్ కిషన్ నాయక్‌లు మాట్లాడుతూ కురవి మండలంలోని తట్టుపల్లి గ్రామానికి చెందిన పంచాయతి కార్యదర్శి వంగూరి నాగలక్ష్మిని అదే గ్రామానికి సంబంధించిన దొంతు యాదగిరి గౌడ్(డీవై గిరి) అతను ఒక సంవత్సరం నుండి తట్టుపల్లి గ్రామానికి పంచాయతీ సెక్రెటరీగా నిధులు నిర్వర్తిస్తున్న అధికారిని మానసిక ఒత్తిడి, వేధింపులకు కి గురి చేస్తూ లైంగికంగా వేధిస్తూ ఆమె ఆత్మహత్యకు పాల్పడ్డ డీవై గిరిని వెంటనే అరెస్టు చేయాలని పలు దళిత గిరిజన సంఘాలు అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలిపారు. ఈనిరసన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చాగంటి రమేష్, ఆలి ఇండియా షెడ్యూలు కులాల హక్కుల పరిరక్షణ సమితి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సోమవారపు వీరస్వామి, బహుజన సమాజ పార్టీ డోర్నకల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ నాయకులు అయితం ఉపేందర్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రజనీకాంత్, అంబేద్కర్ యువజన సంఘంజిల్లా ప్రధాన కార్యదర్శి నీరుడు సామేల్, మాల మహానాడు మండల అధ్యక్షుడు కామెండ్ల వీరన్న, స్కూల్ మాజీ చైర్మన్ మిరియాల లక్ష్మయ్య, ఇరుగు రవీందర్, కందిపాటి వీరన్న, మండల యూత్ నాయకులు కొర్ని అనిల్, జంగం రవి, మహంకాళి మల్లయ్య, పలు సంఘాల నాయకులు పాల్గొని వెంటనే అరెస్టు చేయాలని అధికారులను డిమాండ్ చేశారు.

8న మెగా జాబ్ మేళా

నవతెలంగాణ-మహబూబాబాద్

నిరుద్యోగ యువతీ యువకులకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ తెలిపారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎబీ ఫంక్షన్ హాల్ లో ఈనెల 8వ తేదీన మంగళవారం నాడు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా ఏర్పాటు చేయడం జరుగు తుందన్నారు. మహబూబాబాద్ జిల్లాకు చెందిన నిరుద్యోగ యువతి, యువకులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ తెలిపారు.

ఎమ్మార్పీఎస్ మండలకన్వీనర్‌గా గుగ్గిళ్ళ నవీన్ కుమార్ నియామకం

నవతెలంగాణ- మరిపెడ

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మరిపెడ మండల అధ్యక్షులుగా బురహాన్ పురం గ్రామవాసి ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గుగ్గిల్ల నవీన్ కుమార్‌ని నియమించినట్లు ఆయన తెలిపారు. ఆదివారం నవీన్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుంచి ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నట్లు వివరించారు. తనఎన్నికకు సహకరించిన ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు గుగ్గిళ్ళ పిరయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి దుప్పెల్లి అనిల్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు శాగంటి రమేష్ మాదిగ జిల్లా అధికార ప్రతినిధి పోలేపాక ప్రవీణ్, మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగు రవి మాదిగ, మాజీ మండల అధ్యక్షులు జినక స్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు హనుమకొండ రంగన్న, వంగూరు వెంకటేశ్వర్లు, మిడతపల్లి ఎల్లయ్య మిడతపల్లి మధు మాదిగ, పాల్గొన్నారు. మహబూబాబాద్ జిల్లా కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్



మండల కేంద్రంలోని గోలి రామలింగయ్య మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆదివారం 2011-2013 ఇంటర్మీడియట్ సైన్స్ విభాగపు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు గత జ్ఞాప కాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. ఉపా ధ్యాయులు చేసిన సూచనలు తమ జీవితాల్లో ఎంతో మేలు చేశాయన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ సాంబమూర్తి అధ్యక్షతన నాటి ఉపాధ్యా యులు శాలువాతో సత్కరించారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శివ, రమేష్, పరిపూర్ణ చారి, మౌనిక, చందు లాల్, అనిల్, బాలు, కోమల, రూప, సంపత్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలలో బెల్ట్ షాపులను మూసివేసి ప్రజల ప్రాణాలను కాపాడాలి



సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి డిమాండ్

నవతెలంగాణ-జనగామ

గ్రామాలల్లో బెల్ట్ షాపులు ప్రజలకు శాపంగా మారాయని వాటిని వెంటనే మూసివేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం జనగామ మండలం మరిగడి సీపీఐ(ఎం) గ్రామ శాఖ మహాసభ ప్రారంభ సూచికంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన మహాసభకు బోడ రాములు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా కనకారెడ్డి పాల్గొని మాట్లాడారు. బెల్ట్ షాపులవల్ల ప్రజలు ఆర్థికంగా తీవ్రంగా నష్ట పోతున్నారన్నారు. వీటి ద్వారా కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి వచ్చిందన్నారు. వైన్స్ షాపు, బెల్ట్ షాపులకు అడ్డు అదుపు లేకుండా పోతుందని, యువత మద్యానికి బానిసలుగా తయారువుతున్నారన్నారు. ముఖ్యంగా మరిగడి గ్రామంలో బెల్ట్ షాపుల వాళ్ళ చుట్టూ ప్రక్కల ఇండ్లు ఉన్న ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాత్రి వేళల్లో పజలు బయటికి రావాలంటే భయపడుతున్నారన్నారు. ఎక్సైజ్ అధికారులు కమిషన్లు, మామూళ్ల మత్తులో పడి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం జిల్లా కలెక్టర్ స్పందించి గ్రామాల్లో బెల్ట్ షాపులని మూసివేయించాలని డిమాండ్ చేశారు. లేకుంటే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రజలను, మహిళలను ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. మరిగడి గ్రామంలో అండర్ డ్రైనేజీ ఏర్పాటు చేయాలని, రైతులందరికీ పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. మరిగడి గ్రామంలో రోడ్లు పూర్తిగా చెడిపోయాయని ప్రతి గల్లికి రోడ్డు, వీధిలైట్లు వేయాలని డిమాండ్ చేశారు. పది సంవత్సరాల బీఆర్ఎస్ హయాంలో గ్రామాలు అభివృధికి నోచుకోలేదన్నారు. ఈకాంగ్రెస్ ప్రభుత్వమైనా గ్రామాలకు ఎక్కువ నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. రైతులకు రైతు భరోసా ఇప్పటికి వేయని పరిస్థితి ఉందన్నారు. ప్రజలకి ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అన్ని అమలు చేయాలని, ప్రజా సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో ప్రజలు తగిన గుణపాఠం చెపుతారని ప్రభుత్వానికి హెచ్చరించారు. అనంతరం సాల్వారి అశోక్‌కి పార్టీ కండువా కప్పి సీపీఎం పార్టీ లోకి ఆహ్వానించారు. సీపీఎం గ్రామ రెండు శాఖల నూతన కమిటీలను ఎన్నుకున్నారు. 1వ శాఖ కార్యదర్శిగా కూరాకుల శ్రీను, సహాయ కార్యదర్శిగా బాల్నే శ్రీకాంత్, 2వ కార్యదర్శిగా దండు శ్రీను, సహాయ కార్యదర్శిగా బండి చందర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి, మండల కార్యదర్శి బోడ నరేందర్, మాజీ సర్పంచ్ మీట్యా నాయక్, నాయకులు బాల్నే కిష్టయ్య, బోడ లక్ష్మయ్య, మచ్చ నారాయణ, కూరాకుల సమ్మయ్య, సాల్వారి అశోక్, కాసాని మల్లేష్, మచ్చ పాండు, కాసాని సిద్దులు, సాంబరాజు మల్లేష్, కిషన్, సాంబరాజు, పెద్ద సంపత్, సాంబరాజు, చిన్న సంపత్, బోడ పవన్, బోడ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

మినీ స్టేడియాన్ని అభివృద్ధి చేసి సెక్యూరిటీ ఏర్పాటు చేయాలి

సంజయ్ నగర్ స్మశాన వాటికలో మౌళిక సదుపాయాలు కల్పించాలి
సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి

నవతెలంగాణ-జనగామ



జిల్లా కేంద్రంలోని సంజయ్‌నగర్ మినీ స్టేడియాన్ని అభివృద్ధి చేసి సెక్యూరిటీని ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి అన్నారు. జనగామ పట్టణంలోని 16వ వార్డు సంజయ్‌నగర్‌లో సీపీఐ(ఎం) పార్టీ ప్రథమ శాఖ మహాసభ ఆదివారం జరిగింది. ఈసభ సూచికంగా పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం జరిగిన ప్రథమ మహాసభలో అధ్యక్షులుగా కొడిదాల అంజమ్మ, కుమ్మగౌని రాజులు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి పాల్గొని మాట్లాడుతూ సంజయ్‌నగర్‌లో మినీ స్టేడియాన్ని ఏర్పాటు చేశారు కాని అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందన్నారు. ఈ స్టేడియంలో యువత క్రీడలు, వ్యాయామం, దేహ దారుఢ్యం పెంపొందించుకోవడం కోసం మినిస్టేడియం వేదికగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. అలాగే స్మశాన వాటిక, నీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం లేక అనేక ఇబ్బందులు ఉన్నాయని, తక్షణం సంజయ్‌నగర్ ధర్మకంచ ప్రజలకు ఉపయోగపడే స్మశాన వాటికను సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లేకుంటే భవిష్యత్తులో ఈప్రాంత ప్రజలను సమీకరించి ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సభ్యులు బొట్ల శేఖర్, పట్టణ కార్యదర్శి ఉద్యోగ ప్రకాష్, పట్టణ కమిటీ సభ్యులు బాల్నే వెంకటమల్లయ్య, కళ్యాణం లింగం, బండ సౌందర్య, కొడియాల అంజమ్మ, రాజు, పద్మ, సునీత, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం 16వ వార్డు సంజయ్ నగర్ సీపీఐ(ఎం) నూతన కార్యదర్శిగా కళ్యాణం లింగం, సహాయ కార్యదర్శిగా కొడిదాల అంజమ్మలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

బోడకుంటి ఆరు తరాల కుటుంబీకులు ఒకే వేదికపై..

నవతెలంగాణ-బచ్చన్నపేట



ఆరు తరాల కుటుంబీకులను ఏకం చేసి ఒకే వేదికపై అందరూ కలుసుకొని కుటుంబాల బాగోగులు తెలుసుకొని ఏకమైన సందర్భం ఆదివారం మండల కేంద్రంలోని శ్రీనిధి ఫంక్షన్ హాల్‌లో చోటు చేసుకుంది. వివరాలలోకి వెళితే మండల కేంద్రానికి చెందిన బోడకుంటి వంశీకులు గత తాత ముత్తాతల కుటుంబాల సభ్యులను ఏకం చేసి అందరం ఒకే వేదికపై నిలిచి అందరి బాగోగులు తెలుసుకోవడానికి ఈకార్యక్రమాన్ని నిర్వహించుకున్నామని, ఈకార్యక్రమానికి ఆయా కుటుంబాల సభ్యులు అయిన బోరకుంటీ శ్రీను, బోడకుంటి క్రాంతి కుమార్, బోడకుంటి అనిల్, బోడకుంటీ శశిధర్, బోడకుంటి పృథ్వీలు ఏకమై తన కుటుంబాలకు సంబంధించిన కుటుంబ సభ్యులను కలుస్తూ చరవాణిలో మాట్లాడుతూ మనమంతా ఒకే కుటుంబానికి చెందిన వారం, మనమందరం ఒక దగ్గర చేరి మన కుటుంబాల విషయాలను పంచుకుందామని చెప్పడంతో ఆయా కుటుంబాలకు చెందిన వారందరూ వస్తామని చెప్పి ఆదివారం కలుసుకోవడం జరిగిందని తెలిపారు. ఈసందర్భంగా ఆకుటుంబాలలో ఒకరైన మాజీ ప్రభుత్వ విప్ బోడకుంటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇలా ఒకే వేదికపై తమందరం చేరుకోవడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఈ వంశంలో పుట్టడం నాజన్మ ధన్యమైందన్నారు సమాజంలో ప్రతి ఒక్కరూ ఇలానే ప్రతి కుటుంబం కలిసిమెలిసి ఉంటే రాబోయే తరాలకు మనము సందేశాన్ని ఇచ్చిన వారం అవుతామన్నారు. కలసిన వారిలో డాక్టర్ బోడ కుంటి రాములు, రిటైర్డ్ టీచర్ బోడ కుంటి మల్లయ్య, బోడ కుంటి ప్రభాకర్, తదితర కుటుంబ సభ్యులు ఉన్నారు.

పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలి



సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలను తక్షణమే తగ్గించాలంటూ సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి డిమాండ్ చేశారు. మండలంలోని ఇప్పగూడెం గ్రామంలో రెండు రోజులు వరుసగా జరిగిన సీపీఐ(ఎం) శాఖ మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మాట్లాడుతూ పెట్రోల్, డీజిల్ ధరలు కూడా పెరగడంతో నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటి సామాన్యునిపై పెనుభారం పడిందన్నారు. కేంద్ర ప్రభుత్వం విచ్చలవిడిగా ధరలు పెంచుతూ సామాన్యుడికి తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. ధరలు తగ్గించని పక్షంలో ఆందోళనను చేస్తామని హెచ్చరించారు. అనంతరం జరిగిన శాఖ మహాసభలలో 1వార్డు శాఖ కార్యదర్శిగా పిట్టల నరేందర్, 2వార్డుకు నెలమంచ రామిరెడ్డి, 3వార్డుకు వంగపండ్ల సోమయ్య, 4వార్డుకు రామగోని సతీష్, 5వార్డుకు పోలాసు కిష్టయ్య, 6వార్డుకు తొడెంగల ఐలయ్య, 7వార్డుకు లింగనబోయిన రాజు, 9వార్డుకు గొడిశాల యాదగిరి, 10వార్డుకు చట్ల రాజు, 11వార్డుకు మంద మహేందర్, 12వార్డుకు దైవ కుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పార్టీ మండల కార్యదర్శి మునిగల రమేష్ తెలిపారు. ఈమహాసభల్లో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, ఇర్రి అహల్య, పార్టీ మండల కార్యదర్శి మునిగెల రమేష్, జిల్లా కమిటీ సభ్యులు కోడెపాక యాకయ్య, గ్రామ కార్యదర్శి గట్ల మల్లారెడ్డి, మండల కమిటీ సభ్యులు కుర్ర ఉప్పలయ్య కత్తుల రాజు, పోలాసు పరమేష్, దైద రాములమ్మ, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

కుక్క దాడి ఘటనలో.. ఇద్దరికి గాయాలు..

నవతెలంగాణ-పాలకుర్తి

ఇద్దరిపై పిచ్చికుక్క దాడి చేయడంతో తీవ్రంగా గాయపడిన ఘటన మండలంలోని చెన్నూరులో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలో గల చికెన్ షాపుల వద్ద పారవేసిన చికెన్‌ను తిన్న కుక్కలు గ్రామంలో స్వైర్య విహారాన్ని చేస్తున్నాయని తెలిపారు. గ్రామంలో ఎక్కడ చూసినా కుక్కల గుంపే ఉందని గ్రామానికి చెందిన బన్నేపాక ఎల్లమ్మ యముడాల కార్తీక్‌లను ఓ కుక్క దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డారని తెలిపారు. కుక్క దాడిలో గాయపడిన ఇద్దరిని పాలకుర్తిలో గల ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యులు వైద్యాన్ని అందించి, కుక్క కాటు నివారణకు చర్యలు చేపట్టారని తెలిపారు. కుక్కల బెడదను నివారించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మాజీ వైస్ ఎంపీపీ చొరవతో రోడ్డు మరమ్మత్తులు

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

మండల కేంద్రం నుండి తాటికొండ గ్రామానికి వెళ్ళే దారి పూర్తిగా గుంతలమయమై రాకపోకలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని గ్రామంలోని సర్దార్ సర్వాయి పాపన్న ఆటో యూనియన్ కార్మికులు, కాంగ్రెస్ జిల్లా నాయకులు, మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డిని కోరారు. పదవిలో లేకున్నా గ్రామ ప్రజలపై మక్కువతో రోడ్డు మరమ్మత్తులు సొంత ఖర్చులతో చేపించడంతో గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు. అంతేగాకుండా గ్రామ శ్రేయస్సే ముఖ్యంగా భావించి ప్రజలకు మేలు చేస్తున్న గొప్ప వ్యక్తి సుధీర్ రెడ్డి అన్నారు. ఈకార్యక్రమంలో ఆటో యూనియన్ కార్మికులు ఎండీ.సాజిత్, మారపాక కుమార్, బిట్ల నరేష్, మారపాక స్వామి, శ్రీను, వీరస్వామి, ప్రేమ్, పండుగ పరశురామ్, ప్రవీణ్, రాజు, రామచంద్రం, విఠల్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే రాజయ్య పరామర్శ..

నవతెలంగాణ-లింగాలఘణపురం

మండల కేంద్రానికి చెందిన బింగి జానమ్మ, జాగిల్లపురం రమేష్‌లు ఇటీవల మరణించారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర తొలి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్‌ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ఇరువురి కుటుంబ సభ్యులను, పరామర్శించి ఓదార్చారు. మండలంలోని, సిరిపురం గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ కో-ఆప్షన్ మెంబర్ బర్ల అశోక్ తాత, కొమురయ్యలు మరణించారు. స్టేషన్‌ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అశోక్ ఇంటిని సందర్శించి కొమురయ్య పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు యాదగిరి, మండల నాయకులు ఎడ్ల రాజు బి.శ్రీనివాస్, వీరస్వామి, వెంకటేష్, సత్యనారాయణ, మధు, మాజీ ప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు, కార్యకర్తలు, ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.

మృతునికి కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ- ఇనుగుర్తి

మండలంలోని చిన్న ముప్పారం గ్రామంలో ఇటీవల మల్లం వీరయ్య మరణించారు. తమ కుటుంబానికి చిన్న ముప్పారం బిఆర్ఎస్ గ్రామ కమిటీ, నాయకులు, కార్యకర్తలు తమ వంతు సాయంగా గ్రామ పార్టీ అధ్యక్షుడు నామాల మహేష్ ఆధ్వర్యంలో రూ. 9వేలు వీరయ్య కుమారుడు మల్లం రమేష్‌కు నగదును అందజేశారు. నామాల మహేష్ మాట్లాడుతూ రమేష్ కుటుంబానికి ఎల్లప్పుడూ తోడుంటామన్నారు. ఈకార్యక్రమములో పీఏసీఎస్ చైర్మన్ గుండ వెంకన్న, మాజీ సర్పంచ్ దర్శనం భిక్షపతి, రాయిలి గంగాధర్, రాయిలీ శేఖర్, కొత్తపెల్లి రమేష్, కారు పోతుల సుధాకర్, గొల్లపల్లి సురేందర్, ఇసంపల్లి ఎల్లయ్య , మల్లం శ్రీను, కొండ సందీప్, ముత్తయ్య, వెంకన్నలు పాల్గొన్నారు.

బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ

నవతెలంగాణ- మరిపెడ

మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం గుండెపుడి గ్రామంలో ఎస్సీ కాలనీలో గాలివాన భభీత్సానికి ఇండ్లు కూలి నష్టపోయిన బాధితులను ఆదుకుంటామని గ్రామ మాజీ సర్పంచ్ నూకల కిషన్ రెడ్డి తెలిపారు. ఆదివారం కాలనీలో బాధిత కుటుంబాలనుపరామర్శించారు. వారి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. వారికి తన వంతు సాయంగా బియ్యం నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో నూకల కిరణ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ పులుసు రంజిత, చిరంజీవి మాజీ వార్డు సభ్యులు బోడపట్ల శ్రీనివాస్, వడ్లకొండ బాబు, వడ్లకొండ వెంకన్న, రాంపొంగు యశ్వంత్‌లు పాల్గొన్నారు.


నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఝాన్సీరెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే నాగరాజు

నవతెలంగాణ -పాలకుర్తి:



గత నాలుగు రోజుల క్రితం మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలో జరిగిన వేదిక ప్రమాదంలో కాలు విరిగి గాయపడి హైదరాబాద్‌లో హైదర్‌గూడలో గల అపోలో ఆస్పత్రి చికిత్స పొందుతున్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌హనుమాండ్ల ఝాన్సీరెడ్డిని ఆదివారం వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆస్పత్రికి వెళ్లి ఝాన్సీరెడ్డిని పరామర్శించారు. ఝాన్సీరెడ్డి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఝాన్సీ రెడ్డికి మెరుగైన వైద్యం అందించాలని ఆస్పత్రి వర్గాలను ఆదేశించారు. కొడకండ్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు నిరంజన్‌రెడ్డి, పాలకుర్తి, కొడకండ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిరగాని కుమారస్వామిగౌడ్, ధారావత్ సురేష్‌నాయక్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, పాలకుర్తి, తీగారం మాజీ సర్పంచ్‌లు వీరమనేని యాకాంతరావు, పోగు శ్రీనివాస్, మాజీ ఎంపీపీలు గడ్డం యాకసోమయ్య, కారుబోతుల శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు జలగం కుమార్‌లతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆస్పత్రిని సందర్శించి ఝాన్సీరెడ్డిని పరామర్శించి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకొని ప్రజల మధ్యకు రావాలని ఆకాంక్షించారు.

నేడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పునఃప్రారంభం
హాజరు కానున్న ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి



నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు ప్రభుత్వ పాలన అందుబాటులో ఉండేందుకు నియోజకవర్గ కేంద్రం పాలకుర్తిలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నేడు(సోమవారం) ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి పునఃప్రారంభించనున్నారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగానే కుమారస్వామిగౌడ్‌లు తెలిపారు. ఆదివారం వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించుకునేందుకు గత మూడు రోజుల క్రితం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి దంపతులు చండీ హోమం నిర్వహించారని తెలిపారు. చండీ హోమం అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని పున: ప్రారంభించుకుంటున్నామని తెలిపారు. క్యాంపు కార్యాలయ పునఃప్రారంభానికి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు

గోపా రాష్ట్ర ఉపాధ్యక్షునిగా కుర్రేముల యాదగిరి ఎన్నిక

నవతెలంగాణ-జనగామ



తెలంగాణ రాష్ట్ర గౌడ అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (గోపా) రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా జనగామకు చెందిన కుర్రేముల యాదగిరిగౌడ్ ఎన్నికయ్యారు. ఆదివారం హైదరాబాదులోని నీరా కేంద్రం బాంక్వెట్ హాల్‌లో జరిగిన నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవం సమావేశంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం, బీసీ కమీషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్, సభ్యురాలు బాలలక్ష్మి, మాజీ ఎంపి లు, మాజీ ఎమ్మెల్యేలు తదితర ప్రముఖుల సమక్షంలో గోపా రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ బండి సాయన్న గౌడ్ టీం సభ్యుల చేత ప్రమాణస్వీకారం చేయించారు. జనగామ జిల్లా నుండి రాష్ట్ర ఉపాధ్యక్షునిగా కుర్రేముల యాదగిరి ఎన్నికై ప్రమాణ స్వీకారం చేయడం పట్ల జనగామ జిల్లా గోపా అధ్యక్షుడు మేకపోతుల అంజనేయులు, ప్రధాన కార్యదర్శి గూడ రాజ బోసు, వ్యవస్థాపక అధ్యక్షుడు కన్న పరశురాములు, రాష్ట్ర ప్రధాన సలహాదారు పెద్ది వెంకటనారాయణ గౌడ్, పాలకుర్తి నియోజక వర్గ ఇన్‌ఛార్జ్ దేశగాని నాగరాజు తదితరులు హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షునిగా ఎన్నికైన యాదగిరి జనగామ గోపా వ్యవస్థాపక కార్యదర్శిగా 2002 నుండి సంస్థలో పని చేస్తూ వివిధ బాధ్యతలు, అధ్యక్షునిగా పని చేసి సమర్థుడైన నాయకునిగా గుర్తింపు పొందారు.

నవతెలంగాణ 5
మహబూబాబాద్
సోమవారం అక్టోబర్ 07, 2024 www.navatelangana.com

ప్రజా సమస్యల పరిష్కారానికై కమ్యూనిస్టులు నిరంతరం పోరాడాలి..

సీపీఐ(ఎం) పార్టీ సీనియర్ నాయకులు బొబ్బల యాకూబ్ రెడ్డి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్:



ప్రజాస్వామ్య పరిరక్షణ, ప్రజా సమస్యల పరిష్కారం కొరకు నిరంతర పోరాటాల ద్వారా ముందుకు సాగాలని సీపీఐ(ఎం) పార్టీ సీనియర్ నాయకులు బొబ్బలు యాకుబ్ రెడ్డి అన్నారు. ఆదివారం సీపీఐ(ఎం) కేసముద్రం టౌన్ శాఖ మహాసభ సందర్భంగా సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు పార్టీ జెండాను ఆవిష్కరించారు. కేసముద్రం టౌన్ శాఖ మహాసభ చాగంటి కిషన్ అధ్యక్షతన మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో పాల్గొని బొబ్బల యాకుబ్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశంలో కుల, మతాల చిచ్చును రేపి ప్రజలను చీల్చి తమ పబ్బం కడుపుకోవడం అత్యంత దారుణమన్నారు .ఈ దేశ లౌకిక వ్యవస్థను సమగ్రత, సమైక్యతలను కాపాడడంలో కమ్యూనిస్టులుగా మన వంతు కర్తవ్యాన్ని నిర్వహించాలన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలన్నారు. హైడ్రా పేరుతో పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేయొద్దన్నారు. అనంతరం టౌన్ శాఖ నూతన కమిటీని ఎన్నుకున్నారు. సీపీఐ(ఎం) పార్టీ కేసముద్రం టౌన్ శాఖ కార్యదర్శిగా జల్లే జయరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా జయరాజు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన సీపీఐ(ఎం) పార్టీ మండల కమిటీ కి ధన్యవాదాలు తెలుపుతూ, ప్రజా సమస్యల మీద నిరంతర పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ప్రజల పక్షాన, కార్మికుల పక్షాన నిలబడేది ఎర్రజెండే అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం)పార్టీ మండల కార్యదర్శి మోడెం వెంకటేశ్వర్లు మండల కమిటీ సభ్యులు అల్లుగొండ సావిత్రి, కావటి నరసయ్య, గొడిశాల వెంకన్న , శాఖ సభ్యులు గుగులోతు కేశ్య, సోమారపు ఎల్లయ్య, నీరుటి జలంధర్, లక్ష్మయ్య, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

నేటి నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలి

వామపక్షాల పిలుపు

నవతెలంగాణ-మహబూబాబాద్

గాజాలో ఇజ్రాయిల్ మారణకాండకు పాల్పడి అక్టోబర్ 7వ తేదీ నాటికి సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా ఆరోజున వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన దినం పాటించాలని కేంద్ర వామపక్ష పార్టీలు పిలుపునిచ్చాయి ఈపిలుపులో భాగంగా రాష్ట్రంలోని జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు జరపాలని మహబూబాబాద్‌లో జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథిలు పిలుపునిచ్చారు. సామ్రాజ్యవాద అమెరికా అండదండలతో ఇజ్రాయిల్ చేస్తున్న దురాక్రమణ పూరిత యుద్ధ దాడులతో పాలస్తీనా అతలాకుతలమయిందన్నారు. ఉద్దేశ్యపూర్వకంగానే పాఠశాలలు, ఆస్పత్రులను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయిల్ ఈ దాడులకు పాల్పడిందన్నారు. ఈఅత్యంత క్రూరమైన యుద్ధం వల్ల దాదాపు 41 వేల మంది పాలస్తీయన్లు మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు. వీరిలో ఎక్కువ మంది మహిళలు, పిల్లలే సమిధలయ్యారన్నారు. వీరే కాకుండా భవనాలు, పాఠశాలల క్రింద మరో 10 వేల మంది సమాధి అయ్యారన్నారు. ఇజ్రాయెల్ పౌరులు హత్యలు, అత్యాచారాలు, దాడులు, కిడ్నాప్‌లు వంటి అత్యంత హింసాత్మక చర్యలకు పాల్పడ్డారు. అంతర్జాతీయ న్యాయస్థానం దాడులు ఆపాలని కోరినప్పటికీ ఇజ్రాయిల్ పెడచెవిన పెట్టిందిన్నారు. ఈ దుశ్చర్యకు వ్యతిరేకంగా పాలస్తీనాకు సంఘీభావంగా రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కేంద్రాల్లో అక్టోబర్ 7వ తేదీన(నేడు) నిరసన ఈ కార్యక్రమాలను నిర్వహించి, జయప్రదం చేయాలని వామపక్ష పార్టీలు పిలుపు నిస్తున్నాయి.సీపీఐ జిల్లా కార్యదర్శి విజయ్‌సారథిరెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి హలావత్ లింగన్న, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు గుజ్జు దేవేందర్, సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు బిల్లా కంటి సూర్యం ఈ కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..

పాఠశాలకు రూ.రెండు లక్షల ఒక వెయ్యి విరాళం ప్రకటన

నవతెలంగాణ- మరిపెడ



మహబూబాద్ జిల్లా. మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామ హైస్కూల్ 1989-90 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. 34 సంవత్సరాల తర్వాత కలుసుకొని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని కన్నీటి పర్యంతమయ్యారు. తిరిగి మళ్లీ పుట్టినట్లుగా అయిందని పూర్వ విద్యార్థుల సంతోషానికి అవధులు లేవు. ఈసందర్భంగా అలనాటి గురువులు మేషక్, సట్టు సోమయ్య ఎల్లంపేట ప్రధానోపాధ్యాయులు భాస్కర్‌రావు మాట్లాడుతూ రక్తసంబంధం కంటే స్నేహ సంబంధం గొప్పదని, మనం ఎంత ఎదిగినా మన పాఠశాలను మరవకుండా, మీ బ్యాచ్ విద్యార్థులు ఎదుగుతున్నారని. కొనియాడారు. ఈసందర్భంగా ఇటీవల భారీ వర్షాల కారణంగా ధ్వంసమైన పాఠశాల సామాగ్రి తిరిగి పునర్‌నిర్మించడంలో 1989-90 బ్యాచ్ పూర్వ విద్యార్థులు కొండం సత్యనారాయణ రూ.లక్ష, కొండం రమేష్ బాబు రూ.20 వేలు, బోడ వీరన్న రూ.పదివేలు, అజ్మీర భాషా రూ.పదివేలు, ఈర్ల వెంకటేశ్వరరావు రూ.10 వేలు, శీషంపల్లి నుండి బ్యాచ్ గా రూ.10 వేలు, గండి శ్రీనివాస్ రూ.5వేలు, మొత్తం బ్యాచ్‌గా రూ.రెండు లక్షల ఒక వెయ్యి పాఠశాలకు అందించాలని నిర్ణయించుకున్నారు. ఈనిర్ణయం ఆనందించదగ్గ విషయమని వారి గురువులు కొనియాడారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, వి.రవీందర్, ఎల్.రమేష్, వి.రాము, వి.రామచంద్రు, కె.గోపాల్, ఎ.దశరథ, బి.మల్సూర్, ఎం.బాలాజీ ఎస్ .ముత్తయ్య, అర్జున్‌సింగ్, హేమలత, అలివేలు, రాధా, జయమ్మ, పద్మ పి.నరసయ్య ఎం.రమేష్, బి.వెంకన్న, పి.రాములు, టి.శ్రీలక్ష్మి, జి.జోత్స్న, ఎస్.లక్ష్మి, జి.జ్యోతి, ఎం.సులోచన, బి.అరుణ, ఎం.కళావతి, ఎస్కే.యాకుబ్, ఎ.శ్రీనివాస్, ఎ.అమర్ సింగ్, వి వెంకన్న, ఎస్.వెంకన్న, వెంకటాచారి, ఎస్.రమేష్, వెంకట నర్సు, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కల్చరల్ సెక్రెటరీ లింగంపల్లి దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

సమత డిగ్రీ కళాశాలలో.. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్



రెండు దశాబ్దాల క్రితం ఒకే కళాశాలలో చదివిన విద్యార్థులు ఒక్కచోట చేరి సందడి చేశారు. పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఆదివారం డివిజన్ కేంద్రంలో 2001-04 బ్యాచ్ సమత డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఆడిన ఆటలు, పాడిన పాటలు, తరగతి గదిలో చేసిన అల్లరి, ఉపాధ్యాయులతో అనుబంధం, పెంచుకున్న స్నేహ సంబంధాలను నెమరు వేసుకున్నారు. అనంతరం పాఠాలు చెప్పిన గురువులైన బుర్రి వెంకన్న, రామ్మూర్తి గురువులను ఘనంగా సత్కరించారు. ఎన్నేళ్లు గడిచినా స్నేహ పరిమళాలు వాడిపోవని, స్నేహబంధం కలకాలం నిలిచి ఉంటుందని పూర్వ విద్యార్థుల అభిప్రాయపడ్డారు. పూర్వ విద్యార్థులు వివిధ రంగాల్లో స్థిరపడి సమాజ ఉపయోగ కార్యక్రమాలు చేపట్టడం గర్వకారణమని గురువులు పేర్కొన్నారు. ప్రతి ఏడాది పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించి స్నేహ బంధాలను పెంపొందించుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మనోజ్ కుమార్, చీకటి వీరన్న, హైమావతి, సరస్వతి, స్వప్న, సరిత, మౌనిక , భవాని, రూపారెడ్డి, స్రవంతి, మహేష్, శ్రీనివాస్, రజినీకాంత్, అశోక్, వీర్య నాయక్, భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మురళీనాయక్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-గూడూరు



మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో ప్రధాన కూడలి వద్ద ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో ఎమ్మెల్యే మురళి నాయక్ పాల్గొన్నారు. నాయకులు కార్యకర్తలు మధ్య కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో చిట్ల వెంకన్న జిల్లా కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి, నెక్కొండ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరేష్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు బొల్లికొండ మధు, వివిధ గ్రామాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగ లక్ష్యాల సాధనే కేవీపీఎస్ లక్ష్యం

నవతెలంగాణ-మహబూబాబాద్



భారత రాజ్యాంగ లక్ష్యాల సాధనే కేవీపీఎస్ లక్ష్యమని కేవీపీఎస్ మాజీ జిల్లా కార్యదర్శి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కుర్ర మహేష్ పిలుపు నిచ్చారు. ఆదివారం కేవీపీఎస్ 30వ వార్డు గుండ్లకుంట కాలనీలో కేవీపీఎస్ సీనియర్ నాయకులు మచ్చ వెంకన్న జెండా ఎగురవేసి ఆవిష్కరించారు. ఈసభలో కుర్ర మహేష్ ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ 75 సంవత్సరాల స్వాతంత్ర భారత దేశంలో నేటికీ కుల వివక్షత, అంట రానితనం, కులాంతర అసమానతలు కొనసా గుతున్నాయన్నారు, భారత రాజ్యాంగ లక్ష్యాల సాధనే కేవీపీఎస్ లక్ష్యమని తెలిపారు. ఈకార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు చీపిరి యాకయ్య, పూల సురేష్, గాడిపెల్లి శ్యామ్, సూర్ణపు ముత్తయ్య, మీసాల శ్రీనివాన్, అఖిల్, రామ్ చరణ్‌లు పాల్గొన్నారు.

అసంఘటితరంగ కార్మికులకు అండగా నిలుస్తున్న సీపీఐ(ఎం)



హమాలీశాఖల మహాసభలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్

నవతెలంగాణ-గార్ల:

అసంఘటిత రంగాల కార్మికులకు అండగా నిలిచి వారి హక్కుల పోరాటంలో ఎర్రజెండా చాంపియన్‌గా పోరాటం చేస్తుందని సీపీఐ(ఎం) పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ అన్నారు. స్థానిక వర్తక సంఘం భవనంలో వీరాస్వామి, ప్రవీణ్, మల్లయ్య, సర్వర్‌ల అధ్యక్షత వర్గంగా ఆదివారం నిర్వహించిన సీపీఐ(ఎం) నాలుగు హమాలీ శాఖల మహాసభలో మాట్లాడుతూ కార్మికులు, కర్షకులు, రైతులు, కూలీలకు వెన్నుదన్నుగా నిలుస్తున్న సీపీఐ(ఎం) పేదల పక్షాన నిరంతరం పోరాటాలు చేస్తుందని చెప్పారు. హమాలీ కార్మికులకు ఎగుమతి, దిగుమతులకు పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా హమాలీ కూలీ రేట్లు పెంపుదలకు పోరాటాలు చేయడంలో సీపీఐ(ఎం) పాత్ర కీలకమని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటిస్తున్న సంక్షేమ పథకాలను నిత్యం బస్తాలు మోస్తూ కుటుంబాలను పోషించుకుంటున్న హమాలీ కార్మికులకు ప్రత్యేక కోటలో పథకాలు అందించాలని, హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) పోరాట స్ఫూర్తితో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐ(ఎం) గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముందుగా ఇటీవల మృతి చెందిన సీపీఐ(ఎం) జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి, బెంగాల్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి బుద్దదేవ్ భట్టాచార్యల చిత్ర పటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎర్ర జెండాను సీనియర్ నాయకులు అంబటి వీరాస్వామి ఆవిష్కరించారు. ఈమహాసభలో మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, జిల్లా నాయకులు కందునూరి కవితా, భూక్య హరినాయక్, మండల నాయకులు వి.వెంకటేశ్వర్లు, కె.ఈశ్వర్ లింగం, ఎం.నాగమణి, నాయకులు అలువాల రామకష్ణ, జి.వీరభద్రం, వి.కొండయ్య వి.ఇస్తారి, సర్వయ్య, ప్రవీణ్, సర్వర్, మల్లయ్య, కె.మహేశ్వరావు తదితరులు ఉన్నారు.

ఇండ్లను కుల్చారు.. రోడ్డు వేసేది మరిచారు..

సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ నుండి రజాల్పేట వరకు నిర్మించే రోడ్డు కోసం ఇరువైపులా పక్కా భవనాలను పేదల గుడిసె లను కూల్చి రోడ్డు వేయడం మరిచారని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి విమర్శించారు. ఆదివారం సీపీఐ(ఎం) మహబూబాబాద్ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో పత్తిపాక ఒకటి, రెండవ శాఖ మహాసభలు పులుగుజ్జు వెంకన్న అధ్యక్షతన జరిగాయి. ముందుగా అరుణ పతాకాన్ని పులుగుజు మల్లమ్మ ఎగరవేశారు. ఈమహాసభకు ముఖ్యఅతిథిగా సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి పాల్గొని మాట్లాడుతూ నెహ్రూ సెంటర్ నుండి రజాల్‌పేటకు వెళ్లే రోడ్డు వెడల్పులో భాగంగా చాలామంది రెక్కాడితే కడుపు నిండే ఎస్సీ, ఎస్టీ, బీసీ పేద ప్రజల ఇండ్లను మున్సిపల్ అధికారులు కులగొట్టారన్నారు. కూలగొట్టి సంవత్సరకాలం అయినా రోడ్డు వేయడం మరిచిపోయారని విమర్శించారు. ఒక్కరో ఇద్దరో వారి ఇండ్లు కుల కొట్టకుండా కోర్టు నుండి స్టే తీసుకొచ్చుకుంటే మొత్తం రోడ్డునే ఆపడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనన్నారు. ఆరోడ్డు నుంచి నడిచే రజాల్ పేట ప్రజలు సాంఖ్య తండా, బాబు నాయక్ తండా, పత్తిపాక ప్రజలు నడవాలంటే రోడ్డంతా గుంతలు గుంతలుగా పడి కంకర తేలి ఆటోలు, టూ వీలర్స్ కాలినడకన వెళ్లాలంటే ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. స్టేను తప్పకుండా గౌరవించాలి కాబట్టి ఆ



ప్రాంతాన్ని వదిలిపెట్టి వెంటనే రోడ్డు పనులను చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిఎడల పెద్ద ఎత్తున సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈమహాసభలలో ఒకటవ శాఖ కార్యదర్శిగా ఇల్లుటూరి లాలయ్య, రెండవ శాఖ కార్యదర్శిగా ఎర్ర శ్రీనివాసులను. ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంతాప తీర్మానాన్ని హేమానాయక్ ప్రవేశపెట్టాడు. తీర్మానాలను కుమ్మరి కుంట్ల నాగన్న, బానోతు వెంకన్న ప్రవేశపెట్టారు. ముగింపు ఉపన్యాసాన్ని అల్లి శ్రీనివాస్‌రెడ్డి చేశారు. ఈకార్యక్రమంలో మందుల మహేందర్, నరసింహారావు, అలువాల ఆనంద్, శక్రు, పెండెం ప్రభాకర్, బాబురావు, యాదగిరి. బాణాల రేణుక, ఉప్పమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే మురళీనాయక్ జన్మదిన వేడుకలు



ఎమ్మెల్యే మురళి నాయక్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చిలువేరు సమ్మయ్య గౌడ్

నవతెలంగాణ-కేసముద్రం రూరల్:

మహబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ జన్మదిన వేడుకల్లో కేసముద్రం కాంగ్రెస్ మండల నాయకులు, గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ఎమ్మెల్యే మురళీనాయక్‌కు గజమాల వేసి శాలువాతో సత్కరించి, పుట్టినరోజులు నిండు నూరేళ్ల జరుపుకోవాలని, వారు సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో ఉన్నతమైన పదవులను అవరోధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మురళీనాయక్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మురళీ నాయక్ పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదానం శిబిరంలో సమ్మయ్య గౌడ్, గోపాల శ్రీనివాస్‌రెడ్డిలు పాల్గొని రక్తదానం చేశారు. ఈకార్యక్రమంలో ఎర్రం శెట్టి అశోక్, గాజుల రవి, గోపాల శ్రీనివాస్ రెడ్డి, కొండేటి కళాధర్, పబ్బతి సారంగం, వాంకుడోత్ రాజా, పబ్బతి ప్రశాంత్‌గౌడ్, భాను, పూస క్రాంతి, అనీల్, ప్రశాంత్ . సాయి తదితరులు పాల్గొన్నారు.





అంబేద్కర్ సెంటర్‌లో..

శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి

కేసముద్రం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మహేందర్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలి పారు. అనంతరం మాట్లాడుతూ మహబుబాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి అహర్నిశలు కష్టపడుతూ డాక్టర్ మురళీనాయక్‌కు ఆయురారోగ్యాలు అష్ట ఐశ్వర్యాలు కలిగించాలని ఆభగవంతున్ని కోరారు. ఎమ్మెల్యే జన్మదినం సంద ర్భంగా గ్రామపంచాయతీ సిబ్బందికి, ఆశా వర్కర్లకు చీరలను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో తరాల వీరేష్ యాదవ్ ముదిగిరి సాంబయ్య, జూకంటి కూమార్‌స్వామి, పవన్, ప్రభు రాణి, హేమలత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

సేవే లక్ష్యంగా ప్రజలకు సేవలందిస్తా: ఎమ్మెల్యే మురళీనాయక్

మండల పార్టీ కార్యాలయంలో ఘనంగా జన్మదిన వేడుకలు

వేడుకల్లో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు, నాయకులు

నవతెలంగాణ-ఇనుగుర్తి

మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీ నాయక్ జన్మదిన వేడుకలు ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు కురెళ్ళి సతీష్, టౌన్ అధ్యక్షుడు గంజి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు తెచ్చిన కేక్‌ను ఎమ్మెల్యే కట్ చేశారు. వివిధ గ్రామాల అధ్యక్షులు, నాయకులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సేవే లక్ష్యంగా ప్రజలకు



సేవలందిస్తానన్నారు. తన పుట్టినరోజు వేడుకలకు వచ్చిన ప్రజలకు, నాయకులకు రుణపడి ఉంటానన్నారు. త్వరలోనే మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్, ఎంపీడీవో కార్యాలయాలను ఏర్పాటు చేస్తామన్నారు. మండల విషయంలో ఇటీవలే జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి సమస్యలను తెలుపడం జరిగిందన్నారు. త్వరలోనే సమస్యలకు చెక్ పెట్టి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండలంలోని వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, యూత్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

వేడుకల్లో బయటపడ్డ వర్గ పోరు..!

పార్టీ కార్యాలయంలో ఓవైపు ఎమ్మెల్యే పుట్టిన రోజులు జరుపుకుంటున్న సమయంలో మరోవైపు మండలంలోని ఓగ్రామానికి చెందిన పార్టీ నాయకులు ఘర్షణ చేపట్టారు. ఎవరికివారు నువ్వెంత.. అంటే నువ్వెంత.. అంటూ ఒకరినొకరు తోపులాట జరుపుకున్నారు. విషయాన్ని గమనించిన స్థానిక ఎస్సై మురళీధర్ రాజ్ స్థలానికి చేరుకొని గొడవలకు తావు కాకుండా ఇరువర్గాలను శాంతింప చేశారు.

సీపీఐ(ఎం)మునిగలవీడు, నైనాల గ్రామ కార్యదర్శుల నియామకం

మునిగల వీడు గ్రామ కార్యదర్శిగా ఈసంపెల్లిసైదులు, నైనాల గ్రామ కార్యదర్శిగా యాకయ్య

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని మునిగల వీడు సీపీఐ(ఎం గ్రామ కార్యదర్శిగా ఈసంపల్లి సైదులును, నైనాల గ్రామ కార్యదర్శిగా బాణాల యాకయ్యలను నియమించినట్లు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యుడు గునిగంటి రాజన్నలు తెలిపారు. మండలంలోని మునిగలవీడు, నైనాల గ్రామాలలో ఆదివారం గ్రామ శాఖ సమావేశాన్ని నిర్వహించారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సీపీఐ(ఎం) పార్టీలో చురుకైన వ్యక్తిగా కొనసాగి ప్రజల పక్షాన పోరాడుతున్నందున వారిని గుర్తించి గ్రామ కార్యదర్శులుగా నియమించినట్లు తెలిపారు. పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పేద





ప్రజల పక్షాన పోరాడటానికి సిద్ధంగా ఉండాలన్నారు. నూతన గ్రామ కార్యదర్శులు మాట్లాడుతూ తమ నియమకానికి సహకరించిన జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు పెరుమాండ్ల తిలక్ బాబు గౌడ్, పెరుమాండ్ల బాబు గౌడ్, యాకూబ్, మంగ్య, మచ్చ వెంకన్న ,తోట నరసయ్య, శ్రీను వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టులే దేశానికి ఆదర్శం..

సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మర్తి నేని పాపారావు

నవతెలంగాణ- ఇనుగుర్తి



మండలంలోని కోమటిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని పాత తండాలో ఇస్లావత్ తిరుమల్ అధ్యక్షతన ఆదివారం సీపీఐ(ఎం) పార్టీ శాఖ మహాసభకు సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు పాల్గొని మాట్లాడారు. దేశంలోని బిజెపి మోడీ ప్రభుత్వం ప్రజా సమస్యలు పరిష్కరించకుండా మతాల పేరుతో ప్రజాస్వామ్యంలో ప్రజల మధ్య గందరగోళం సృష్టించే విధంగా పాలన ఉందన్నారు. గుళ్ళు గోపురాలు కాకుండా దేశంలోని ప్రజలకు విద్యా ,ఉద్యోగ కల్పన ముఖ్యమన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయడంలో విఫలమైందన్నారు. ఇప్పుడు హైడ్రా పేరుతో పేద, నిరుపేద, మధ్యతరగతి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను భేషరతుగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం పాత తండా సీపీఐ(ఎం) పార్టీ శాఖ కార్యదర్శిగా ఇస్లావత్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి మోడెం వెంకటేశ్వర్లు, శాఖ సభ్యులు ఇస్లావత్ జాంలా, భాష, పతాని, రాజు, శంకర్, నవీన్, ఈరమ్మ తదితరులు పాల్గొన్నారు

లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ-పెద్దవంగర:

పెద్దవంగర లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలోని సాయిగార్డెన్‌లో నిర్వహించిన కార్యక్రమానికి లయన్స్ క్లబ్ జిల్లా క్యాబినేట్ అడ్వయిజరీ డాక్టర్ కుందూరు రాజేందర్‌రెడ్డి నూతన సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అధ్యక్షుడిగా ఏదునూరి శ్రీనివాస్, కార్యదర్శిగా ఏదునూరి రేణుక, కోశాధికారిగా రాపోలు శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ ప్రపంచంలోనే నిస్వార్థంగా సేవలందించే సంస్థగా లయన్స్ క్లబ్ పేరుగాంచిందన్నారు. 1.8 మిలియన్ సభ్యులు కలిగిన ఏకైక సేవా సంస్థ లయన్స్ క్లబ్ అని కొనియాడారు. రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. ఈకార్యక్రమంలో పూర్వ గవర్నర్ తమ్మెర లక్ష్మీనరసింహారావు, తమ్మెర విశ్వేశ్వరరావు, తమ్మెర శారద, డాక్టర్ కిరణ్ కుమార్, రేగురి శ్రీదేవి, సారధి, వెంకన్న, తొర్రూరు లయన్‌స క్లబ్ అధ్యక్షులు నవీన్, సురేష్, ఎర్ర వెంకన్న, దోనం ప్రభాకర్, సతీష్, లక్ష్మీనారాయణ, మధుసూదన్‌రెడ్డి అనపురం రవి, సోమన్న, సుభాష్ చంద్రబోస్, మల్లికార్జునాచారి తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా సాగిన పోలీస్ వర్సెస్‌ప్రెస్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్

సీఐ రవికుమార్ చేతుల మీదుగా కప్ అందుకున్న బయ్యారం ప్రెస్ టీం



నవతెలంగాణ-గార్ల/బయ్యారం:

ప్రతి రోజు ఎంతో బిజీగా ఉండే పోలీసులు, ప్రెస్ మిత్రులు క్రికెట్ మ్యాచ్ నిర్వహించు కోవడం ద్వారా శారీరకంగా, మానసికంగా ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉండవచ్చునని గార్ల-బయ్యారం సీఐ రవికుమార్ అన్నారు. మండల పరిధిలోని మర్రిగూడెం శ్రీవేట వెంకటేశ్వర మినీ క్రీడా మైదానంలో జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు గార్ల-బయ్యారం సర్కిల్ పోలీస్ టీం, విలేకరుల టీంల మధ్య ఆదివారం ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ను ప్రారంభించి మాట్లాడారు. క్రీడలలో గెలుపోటములు సహజమని ఆత్మవిశ్వాసంతో క్రీడలలో మరింతగా రాణించాలన్నారు. ఈమ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన పోలీస్ టీం 10 ఓవర్లకు గాను 90 పరుగులు చేయగా, 91 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ చేసిన గార్ల ప్రెస్ టీం 46 పరుగులకు ఆలౌటయ్యారు. అనంతరం బయ్యారం ప్రెస్-పోలీస్‌టీంల మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో పోలీస్ టీం పది ఓవర్లకు గాను 86 పరుగులు చేయగా, బయ్యారం ప్రెస్ టీం నాలుగు బంతులు మిగిలి ఉండగానే విజయం సాధించారు. విజయం సాధించిన బయ్యారం ప్రెస్ టీంకు, రన్నరప్‌గా నిలిచిన పోలీస్ టీంకు, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ను గెలుచుకున్న బయ్యారం ఎస్సై తిరుపతికి సీఐ రవికుమార్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఉత్సాహభరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో పాల్గొన్న ప్రెస్ టీం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో గార్ల ఎస్సై జీనత్ కుమార్, పోలీస్ సిబ్బంది, గార్ల, బయ్యారం ప్రెస్ టీం సభ్యులు సోమయ్య, సురేందర్, సతీష్, ఎస్.వెంకటేశ్వర్లు, ఎస్.శ్రీనివాస్, టి.కొండల్‌రావు, ఎం.వెంకట్, ఆర్.ప్రశాంత్, రాము, శ్రీకాంత్, ఎం.రవి, ప్రభాకర్‌రెడ్డి, రమేష్, ఇంద్రారెడ్డి, రాజేష్, జనార్ధన్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

ఐక్యతతోనే గీత కార్మికుల సమస్యల పరిష్కారం

కౌండిన్య సహకార పరపతి సంఘం 11వ వార్షికోత్సవ వేడుకలు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



ఐక్యత తోనే గీత కార్మికుల సమస్యలు పరిష్కారమవుతాయని గోపా జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్‌గౌడ్, కౌండిన్య సహకార పరపతి సంఘం గౌరవ అధ్యక్షులు చామకూరి ఐలయ్యగౌడ్‌లు అన్నారు. ఆదివారం మండలంలోని వెలికట్ట శివారులో ఉన్న వికాస్ పాఠశాలలో కౌండిన్య సహకార పరపతి సంఘం 11వ వార్షికోత్సవం ఆ సంఘం అధ్యక్షులు నాగపురి అశోక్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గౌడ కులస్తులు ఐక్యంగా ఉండి పోరాటం చేస్తేనే వారి సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. గౌడ కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించి గీత కార్మికులను ఆదుకోవాలని కోరారు. అనంతరం సంఘంలోని ప్రమోషన్ పొందిన,వివిధ రంగాల్లో ప్రతిభ కనపరిచిన కౌండిన్య సహకార పరపతి సంఘం సభ్యులు, ఉపాధ్యాయులు పెరుమాండ్ల రమేష్ గౌడ్, రాయిపల్లి యాకయ్య గౌడ్ , అడ్వకేట్ బండపల్లి వెంకన్న గౌడ్, 10వ తరగతిలో పదికి పది సాధించిన నాగపురి హింసికగౌడ్, ఎల్‌బిసిలో ఊడుగుల రాజ్ కుమార్ గౌడ్‌లు ప్రతిభ పొందారు. దీంతో వారిని పురస్కారాలతో సన్మానం చేశారు. ఈకార్యక్రమంలో కౌండిన్య సహకార పరపతి సంఘం ప్రధాన కార్యదర్శి కుంభం మహేష్ కుమార్‌గౌడ్, కోశాధికారి పరిధిల వెంకటేశ్వర్లు గౌడ్, కంఠమహేశ్వర పరపతి సంఘం అధ్యక్షులు నిమ్మల శేఖర్‌గౌడ్, ఉపాధ్యక్షులు గట్టు కమలాకర్ గౌడ్, కార్యదర్శి పెరుమాళ్ళ రవి గౌడ్. గౌరవ సలహాదారులు. మోడం వెంకన్న. బత్తిని సమ్మయ్యగౌడ్, కొయ్యడ కుమారస్వామిగౌడ్, చిరగాని రమేష్‌గౌడ్, కార్యవర్గ సభ్యులు పెద్దగాని నాగరాజుగౌడ్, ముత్యం వెంకన్నగౌడ్, కౌండిన్య సహకార పరపతి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్-ములుగు
సోమవారం అక్టోబర్ 7, 2024 www.navatelangana.com

లలిత త్రిపుర సుందరిదేవి అవతారంలో దుర్గమాత

నవతెలంగాణ-ములుగు

శ్రీ దుర్గా శరన్నవరాత్రి ఉత్సవములు నాల్గో రోజు ఆదివారం లలిత త్రిపుర సుందరిదేవి అవతారంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి మధ్యాహ్నం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమంలో భాగంగా పైడిమల్ల శోభారాణి-అనిల్ కుమార్‌గౌడ్ కుటుంబం సౌజన్యంతో అన్నా ప్రసాదాన్ని భక్తులకు వితరణ చేశారు. సాయంత్రం అమ్మవారు కూరగాయల అలకరణతో అమ్మవారికి పూజలు నిర్వహించి భక్తులకు దర్శనం ఇచ్చారు. కార్యక్రమంలో కమిటీ గౌరవ అధ్యక్షులు బండారి మోహన్ కుమార్, అధ్యక్షులు చింతపూడి భాస్కర్‌రెడ్డి, కమిటీ సభ్యులు గట్ల సత్యనారాయణరెడ్డి, దొంతిరెడ్డి వాసుదేవారెడ్డి, కొత్త సురేందర్, గట్ల శ్రీనివాస్ రెడ్డి, ఆవుల ప్రశాంత్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, అన్నపురెడ్డి ప్రమోద్‌రెడ్డి, కుమార్ జక్కుల, సాంబయ్య, నిరంజన్, జేస్వంత్ మహిళ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





వివేక వాహిని ఆధ్వర్యంలో మహా అన్నదానం

నవతెలంగాణ-కాశిబుగ్గ

19వ డివిజన్‌లో వివేక వాహిని ఉత్సాహ సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం ఉత్సవ సమితి అధ్యక్షుడు ఊరటి రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన స్థానిక కార్పొరేటర్ ఓని స్వర్ణలత భాస్కర్, సముద్రాల పరమేశ్వర్ మాజీ కార్పొరేటర్లు బయ్య స్వామి, దూపం సంపత్ నాయకులు ఎరుకల రఘునారెడ్డి, తదితరులు దుర్గామాతకు పూజలు చేసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాలలో కెల్లా అన్నదానం గొప్పదన్నారు. ఇలాంటి ఉత్సవాలను నిర్వహించడం వల్ల యువతలో ఐక్యమత్యం, భక్తి భావం పెరుగుతుందన్నారు. కాగా ఈ అన్నదాన కార్యక్రమానికి కాశిబుగ్గ, వివేకానంద కాలనీ, ఎస్సార్ నగర్, సాయి గణేష్ కాలనీ, తదితర ప్రాంతాలకు చెందిన వారు పాల్గొన్నారు.



బాధిత కుటుంబాలకు 'కొండా' పరామర్శ

నవతెలంగాణ-గీసుగొండ

మండలంలోని చంద్రయ్యపల్లి గ్రామానికి మాజీ ఎంపీటీసీఉగ్గె సాంబయ్య తల్లి లక్ష్మి అనారోగ్యంతో బాధపడుతూ రెండు రోజుల క్రితం మరణించింది. వారి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు పరామర్శించారు. మనుగొండ గ్రామానికి చెందిన అల్లం పాల్‌రెడ్డి గుండె పోటుతో మరణించారు.ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి, కుటుంబ సభ్యులను కొండా పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్‌జిల్లా నాయకులు రడం భరత్, అల్లం మారెడ్డి, బొందాలు, రాంబాబు, రాజు, శ్రవణ్, బాలరాజు, ప్రవీణ్, క్రాంతి, రంజిత్, శివ తదితరులు వున్నారు.

అనుమతులు లేకుండా బాణాసంచా విక్రయాలు

స్వాధీనం చేసుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు

నవతెలంగాణ-పర్వతగిరి

పర్వతగిరి మండల కేంద్రంలో ఎలాంటి అనుమతి లేకుండా బాణ సంచాలు విక్రయిస్తున్న సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ సీఐ రంజిత్ కుమార్ ఆధ్వ ర్యంలో ఆదివారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 24,7,630విలువ గల బాణసంచాలు స్వాధీనం చేసుకొని కొత్త రవితేజ అనే వ్యాపారిపై కేసు నమోదు నిమిత్తం స్థానిక పోలీసులకు అప్పగించారు.



మహాలక్ష్మిదేవి అవతారంలో అమ్మవారు

రూ.21వేలతో ప్రత్యేకంగా అలంకరణ

నవతెలంగాణ-చెన్నారావుపేట

మహాలక్ష్మిదేవి అవతారంలో దుర్గమాత అమ్మవారు దర్శనమిచ్చారు. ఆదివారం నాలుగో రోజు చెన్నారావుపేట మండల కేంద్రంలోని శ్రీసిద్దేశ్వరాలయంలో రూ.21వేలతో దుర్గా మాత అమ్మవారిని మహాలక్ష్మి అవతారంలో అలంకరించారు. ఆలయ అర్చకులు బిక్షమయ్య శాస్త్రి, గణేష్ శాస్త్రి, సాయిశాస్త్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెంతుల రమేష్, హంస రాజు, కంకల రాజు, కంకల మల్లయ్య, మాధవి తదితరులు పూజలో పాల్గొన్నారు.



కొమ్ము మానస, ఐల విజయ్, సరస్వతి, కళ్యాణి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ : దివ్య శక్తిప్రదాతలుగా పేరొందిన కామాక్షి మీనాక్షి, విశాలాక్షి రూపాలలో ఒకరైన మీనాక్షి రూపంలో నెక్కొండలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఈ నెల మూడు నుండి 12 వరకు పది రోజుల పాటు అమ్మవారి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించబడు తున్నట్లు ఆలయ అర్చకులు బివిఎస్ శాస్త్రి తెలిపారు. ఉత్సవాలలో నాలుగవ రోజున ఆదివారం ఉదయం అమ్మవారిని మీనాక్షి రూపంలో కొలిచారు. ఆలయ అర్చకులు బివిఎస్ శాస్త్రి ఆధ్వర్యంలో సాగిన నిత్య పూజలో భవాని మాలధారులు దుగ్యాల నిఖిల్ అయిల ఆదిత్య, గుండం ప్రశాంత్, విగ్రహ దాతలు మార్త రాజారజిత, మార్త భరత్, కొమ్మారెడ్డి రుక్మిణి రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు

రాయపర్తి : ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత పొందవచ్చు అని గ్రామాల్లో దుర్గామాతలను ప్రతిష్ఠించి నవరాత్రులు పూజించడం సంతోషకరమని ఎన్ఆర్ఆర్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కాట్రపల్లి, కొండూరు, తిర్మలాయపల్లి, గన్నారం, సన్నూరు, పేర్కవేడు తదితర గ్రామాల్లో ప్రతిష్ఠించిన దుర్గామాతలను సందర్శించి ప్రత్యేక పూజలు చేపట్టి దుర్గామాత ప్రతిష్ఠాపన కమిటీలకు ఆర్థిక సహాయం అందజేశారు.కార్యక్రమంలో తెలుకుల మధుకర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, సురేందర్ రాథోడ్, నాయకులు కర్ర రవీందర్ రెడ్డి, ముద్రబోయిన వెంకటేశ్వర్లు, పులి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

చిన్ననాటి జ్ఞాపకాలను స్మరించుకున్న విద్యార్థులు

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1997-98 బ్యాచ్ విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఆత్మీయ సమ్మేళనంలో వివిధ స్థాయిలలో ఉద్యోగ వ్యాపారాలు చేసు కుంటున్నా విద్యార్థులు తమ స్నేహితులను ఆత్మయ్య పలక రింపులతో పలకరించుకొని అలింగణం చేసుకొని ఆనందించారు. మొదటగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యా యులకు బ్యాండ్ వాయిద్యాలతో పూలు చల్లుతూ స్వాగతం పలికారు. రాయలసీమ చిన్నప్రవీణ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఉపాధ్యాయులను ఘనంగా పూల బొకేలు, మేమేంటో శాలువాలతో సన్మానించారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులు తమ జీవిత అనుభవాలను ఒకరితో ఒకరు పంచుకున్నారు. విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులకు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. 26 ఏండ్ల తర్వాత విద్యార్థులు ఉపాధ్యాయులు ఆత్మీయ పలకరింపులతో ఆనందం



వెల్లువిరిసింది. ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి ఆత్మీయ సమావేశాలు మరెన్నో నిర్వహించాలని తెలిపారు. తమ పాఠాలు బోధించిన విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగి ఉన్నత స్థానంలో ఉండడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తోటకూరి శ్రీధర్, కొండేటి మధు, సీతల హేమంత్, తమ్మల శ్రీధర్, గిరి ప్రసాద్, అయితే రవి, కుక్కల ఎల్లేశం, సంకూరు శ్రీనివాస్, నగేష్, వెంకటరాజు, మైదం రజిత, గిర్వాణి, శ్రీదేవి, భాగ్య, సుజాత, హసీనా, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

దసరా ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి

నవతెలంగాణ-పర్వతగిరి

త్వరలో నిర్వహించనున్న దసరా ఉత్సవాలు శాంతి యుతంగా ఘనంగా నిర్వహించుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్‌నాయక్ అన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల్లో బతుకమ్మ ఆడే ప్రాంగణంలో ఆడపడుచులకు ఎలాంటి లేకుండా చూసుకోవాలని సూచించారు. ఆయా గ్రామాల్లో గ్రామపంచాయతీ కార్యదర్శితో కలిసి బతుకమ్మ దసరా ఉత్సవాలు ఘనంగా జరిగేలా పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పని చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అనిల్‌రావు, సొసైటి డైరెక్టర్



గంగాధర్‌రావు, పట్టణ అధ్యక్షులు కూసం రామచందర్, మాజీ ఉపసర్పంచ్ రంగు జనార్ధన్, గ్రామ ఉపాధ్యక్షుడు నరసయ్య సీనియర్ నాయకులు, యువజన నాయకులు పాల్గొన్నారు.

శ్రీరామ గణపతి సంఘం నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని చింతనెక్కొండలో ఆదివారం శ్రీరామ గణపతి సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీకి గౌరవ అధ్యక్షులుగా కుడికాల శ్రీధర్, అక్కల రాజు, అధ్యక్షులుగా దర్శోజు దేవేందర్ చారి, ఉపాధ్యక్షులు దుండి సురేష్‌ప్రధాన కార్యదర్శి మామిళ్ళ శ్రీనివాస్, కోశాధికారి తూర్పాటి కష్ణ, ముఖ్య సలహాదారులుగా గొర్ల అశోక్, కోల మల్లయ్య, ఎద్దు గణేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు ధర్శోజు దేవేందర్ చారి మాట్లాడుతూ సంఘం పటిష్ఠత కోసం అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు.



నిరుపేద కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-ములుగు

మండలంలోని కొడిశలకుంటకు చెందిన నిరుపేద రజక కుటుంబానికి చెందిన కొండ్రాతి సాయిలు ఇటీవల అనారోగ్యంతో మతి చెందగా ఆదివారం ములుగు జిల్లా రజక సంఘం ఆధ్వర్యంలో సాయిలు కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం జిల్లా నాయకులు నేరెళ్ల శంకర్, పావురాల బిక్షపతి, నాంపల్లి స్వామి, ములుగు మండల అధ్యక్షుడు ఎనింఢ మహేందర్, ఉపాధ్యక్షులు గూడెల్లి ఓదెలు, రాయకంటి కుమారస్వామి, ప్రధాన కార్యదర్శులు కొమ్మురాజు వెంకన్న, కత్తరపల్లి సంపత్, కోశాధికారి కొత్తపల్లి దయాకర్, కార్యదర్శి పైడిపల్లి కుమార్ స్వామి, ములుగు పట్టణ అధ్యక్షుడు పరికరాల రవి, చాపర్తి రాజు పాల్గొన్నారు.

గోవులను తరలిస్తున్న ఇరువురిపై కేసు

నవతెలంగాణ-వాజేడు

మండలంలోని జగన్నాధపురం గ్రామం వద్ద ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఆవులను బొలెరో వాహనంలో నిర్బంధించి, చత్తీస్గఢ్ నుండి హైదరాబాద్ గోవధశాలకు తరలిస్తున్న ఇరువురి వ్యక్తులు షైక్ అలీ, షైక్ మొయినుద్దీన్‌లపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై రుద్రారపు హరీశ్ తెలిపారు. గోవులను గోవులను వాటి సంరక్షనార్ధం గోషాలకు తరలించినట్లు చెప్పారు. తెలిపారు. చట్ట వ్యతిరేకమైన చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్-ములుగు
సోమవారం అక్టోబర్ 7, 2024
www.navatelangana.com

సరదా తీసిన ప్రాణం

కొంగాల (దూస లొద్ది)జలపాతంలో యువకుడి గల్లంతు

నవతెలంగాణ-వాజేడు



ములుగు జిల్లా వాజేడు మండలం కొంగాల (దూసలొద్ది) జలపాతంలో పడి యువకుడు మతి చెందాడు. హైదరాబాద్ నుండి స్నేహితులు ఏడుగురు కలిసి తెల్లవారు జామున 4గంటల సమయంలో వాజేడు మండలానికి చేరుకొని, ఆదివారం ఉదయాన్నే జలపాతానికి చేరుకొని, పారెస్ట్ అధికారుల ఆదేశాలు పాటించకుండా, స్నేహితులు వారిస్తున్న వినకుండా జలపాత లోతట్టు ప్రాంతంలో దిగి గల్లంతైనట్లు సమాచారం. మతుడు మంచిర్యాల జిల్లాకు చెందిన అభినవ్, ఘట్కేసర్‌లో బిటెక్ చదువుతున్నాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని గాలింపు చర్యలు చేపట్టగా, యువకుడి మతదేహం లభ్యం అయింది. పోస్టుమార్టం నిమిత్తం మతదేహాన్ని హాస్పటల్‌కి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రుద్రారపు హరీష్ తెలిపారు.



అ 'పూర్వ' సమ్మేళనం

- 16ఏండ్ల తర్వాత కలిసిన స్నేహితులు

- భావోద్వేగాల మధ్య పూర్వ విద్యార్థుల కలయిక

నవతెలంగాణ-రాయపర్తి

ఒకే తరగతి గదిలో కలిసి చదువుకున్న విద్యార్థులు 16ఏండ్ల తర్వాత అంతా ఒక వేదికపై కలవడంతో వారి భావోద్వేగాలకు అంతు లేకుండా పోయింది. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించు కుంటూ సందడి చేసిన సంఘటన ఆదివారం మండల కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 2007-2008లో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు మరోసారి కలవడానికి నిశ్చయించుకున్నారు. చాలాకాలం తర్వాత ఒకరినొకరు చూస్తూ ఆనందంతో పాటు ఆశ్చర్యంలో మునిగిపోయారు. ఈ సందర్భంగా వారికి విద్యాబుద్ధులు నేర్పిన గురువులనుకలిసి తమ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఒక్కొక్కరిగా పరిచయం చేసుకుంటూ తాము ప్రస్తుతం ఉన్న హోదాలను చెప్పుకుంటూ వచ్చారు. చిన్ననాటి స్మృతులను గుర్తు చేసుకుని కాలక్షేపం చేశారు. ఉపాధ్యాయులు సమ్మయ్య, కష్ణమూర్తి, భాస్కర్‌రావు, సత్యనారాయణను సన్మానించి వారి ఆశీస్సులు తీసుకున్నారు. అంతా సందడి మధ్యన సాయంత్రం అయిపోయింది. ఇక స్నేహితులు ఒకరికొకరు సెలవు చెప్పుకునే సమయం మొదలైంది అంతే బరువెక్కిన గుండెలతో ఒకరినొకరు గట్టిగా హత్తుకొని ఒకవైపు సంతోషాన్ని మరోవైపు భావోద్వేగంతో పయనమయ్యారు. ఈ కార్యక్రమంలో ఐత అనిల్, రాజశేఖర్, విష్ణు, అనిల్, సందీప్ సుమన్, బాబు, సాగర్, మానస, సంధ్య, రాధిక, మమత, కోమల జ్యోతి, భవాని, శ్రీజ దివ్య పాల్గొన్నారు.

మనస్తాపంతో మహిళ ఆత్మహత్య

నవతెలంగాణ-గీసుగొండ

భర్త మద్యానికి బానిస కావడంతో మనస్తాపానికి గురై మహిళ ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన వరంగల్ మహానగర పరిధిలోని 16డివిజన్ ధర్మారంలో చోటుచేసుకుంది. సీఐ కథనం ప్రకారం.. మానగాని కల్యాణి నాగరాజు దంపతులకు ముగ్గురు సంతానం.దంపతులు స్వంత గ్రామం ఆత్మకూరు మండలంలోని నీరుకుళ్ల గ్రామాన్ని గత కొన్ని రోజుల క్రితం వదిలి బ్రతుకు దెరువుకోసం ధర్మారం గ్రామంలో కిరాయికి వుంటూ జీవనాన్ని కొనసాగిస్తున్నారు. కల్యాణి భర్త నాగరాజు హమాలీ పని చేస్తూ తాగుడుకు బానిసై కుటుంబ పట్ల బాధ్యత రహితంగా వుండటంతో ఏమీ చెయ్యలేని స్థితిలో మనస్తాపం చెంది కిరాయికి వుంటున్న ఇంటిలోనే ఉరి వేసుకొని బలవన్మరణం చేసుకుందని కల్యాణి తండ్రి పోలు నారాయణ పిర్యాదు చేసినట్టు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

ప్రకతితో మమేకమయ్యే పండుగ బతుకమ్మ

మాజీ చీఫ్ విప్ విఫ్ దాస్యం వినయ్ భాస్కర్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలంగాణ సంస్కతీ సంప్రదాయాలకు అద్దం పట్టె పండుగ బతుకమ్మ పండుగ అని అన్నారు.బతుకమ్మ పండుగ మన బతుకు చిత్రాన్ని ఆవిష్కరిస్తుందని అన్నారు.ప్రకతిని ఆరాధించే అతి పెద్ద పండుగ బతుకమ్మ పండుగ బతుకమ్మ సంబరాలను ఆదివారం బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించారు.

దళిత ఎస్ఐ శ్రీరాముల శ్రీను మరణానికి కారణమైన వారికి..

శిక్ష పడేవరకు పోరాటం

రౌండ్ టేబుల్ సమావేశంలో సంఘాల నాయకులు

నవతెలంగాణ-నర్సంపేట

దళిత ఎస్ఐ శ్రీరాముల శ్రీనివాస్ బలవన్మరణానికి కారణమైన వారందరికి శిక్షపడే వరకు పోరాటం సాగుతుందని వివిధ ప్రజా సంఘాల నాయులు స్పష్టం చేశారు. ఆదివారం పట్టణంలోని రాజరాజేశ్వరి ఫంక్షన్ హాల్‌లో దళిత ఎస్ఐ శ్రీరాముల శ్రీను నాయ పోరాట సంఘీభావ కమిటీ ఆధ్వర్యంలో గురిమిళ్ల రాజు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఎస్ఐ శ్రీను మరణానికి కారమైన సీఐ కంది జితేందర్ రెడ్డి, కానిస్టేబుళ్లను రక్షించడానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ శతవిధాల ప్రయత్నం చేస్తున్నాడని ఆరోపించారు. నిందుతులకు ముందస్తూ బేయిల్ రావడమే ఇందుకు నిదర్శనమన్నారు. ఎస్ఐ శ్రీను బతికున్నాడు అతని ఫిర్యాదులను పట్టించుకోని ఎస్పీ నిందులు సీఐ, కానిస్టేబుల్‌ను రక్షించే ప్రయత్నంచడం అన్యాయమన్నారు. ఎస్పీపై ఎస్సీ, ఎస్టీ అట్రసిటీ యాక్టు ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. వెంటనే హైకోర్టు ఇచ్చిన ముందస్తూ బేయిల్‌ను రద్దు చేసి దోషులకు శిక్షపడే విధంగా ప్రభుత్వం న్యాయపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా విముక్తుల చిరుతల కక్షి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జీలకర్ర శ్రీనివాస్, కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి ఆల్ ఇండియా కన్వీనర్ బండారి లక్ష్మయ్య, సావిత్రిబాయి పూలే మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షులు గన్నారపు సరోజన, ట్రైబల్ జేఏసీ నాయులు ఉదయ్‌సింగ్, సీపీఐఎంఎల్ నాయకులు మోడెం మల్లేషం, బహుజన వికాస్ వేదిక వీర్ల సాగర్, మాలమహనాడు మేకల రాజు, బహుజన సాంస్కృతిక సమాఖ్య సుదదమల్ల అశోక్, చక్రవర్తి, దారా స్వామి, బర్ల గౌరయ్య తదితరులు పాల్గొన్నారు.



కొండా మురళిని కలిసిన కాశిబుగ్గ దసరా సమితి

నవతెలంగాణ-కాశిబుగ్గ

మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావును ఆదివారం కాశీబుగ్గ దసరా ఉత్సవ సమితి ప్రతినిధులు కలసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఉత్సవ సమితి సభ్యులకు కోరిక మేరకు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి మున్సిపల్ కమిషనర్‌కు ఫోన్ చేసి కాశిబుగ్గ దసరా ఉత్సవ సమితి ఆధ్వర్యంలో చిన్న వడ్డేపల్లి చెరువు (పద్మా నగర్) వద్ద నిర్వహిస్తున్న బతుకమ్మ, దసరా ఉత్సవాలకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఉర్సు రంగలీల మైదానంలో జరుగుతున్న పనుల వలె చిన్న వడ్డే చెరువు వద్ద కూడా యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తిచేయాలని అన్నారు. చిన్న వడ్డేపల్లి చెరువు వద్ద నిర్వహిస్తున్న బతుకమ్మ రావణాసుర వద, దసరా ఉత్సవాలు కనువిందుగా ఉంటాయని ఉత్సవాలను విజయవంతం చేయడానికి తమ పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని కాశిబుగ్గ దసరా ఉత్సవ సమితి ప్రతినిధులకు కొండ మురళి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఉత్సవ సమితి ప్రతినిధులు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళికి పూలబోకే అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో దసరా ఉత్సవ సమితి అధ్యక్షుడు ధూపం సంపత్ ప్రధాన కార్యదర్శి సముద్రాల పరమేశ్వర్ కన్వీనర్ బయ్య స్వామి 19వ డివిజన్ కార్పొరేటర్ ఓని స్వర్ణలత భాస్కర్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుల్లపల్లి రాజ్ కుమార్ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ నాయకులు గోపాల్ నవీన్ రాజ్, చిలువేరు శ్రీనివాస్, రాచర్ల శ్రీనివాస్, గోరంట్ల మనోహర్, మీసాల ప్రకాష్, సిద్ధూజు శ్రీనివాస్, ఎరుకల రఘునారెడ్డి, దాసరి రాజేష్, అంబి సాంబరాజు, ఓం ప్రకాష్ కొలారియా, సిలువేరు థామస్, కూచన రవీందర్, గుర్రపు సత్యనారాయణ, ములుక సురేష్, రామ యాదగిరి, సింధం చంద్రశేఖర్, ఉత్సవ సమితి సభ్యులు పాల్గొన్నారు.



జిల్లా ఆర్యవైశ్య మహాసభలో నలుగురికి అవకాశం

నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన కమిటీలో పర్వతగిరి మండలంలోని నలుగురి వైశ్యులకు చోటు లభించింది. జిల్లా ఉపాధ్యక్షులుగా దారం పూర్ణచందర్, జిల్లా యూత్ విభాగం ఆర్గనైజింగ్ సెక్రటరీగా చిదురాల వేణుగోపాల్, జిల్లా విద్యా విభాగం సెక్రటరీగా దుబ్బ విజయ్, జోనల్ చైర్మన్‌గా దొడ్డా రమేష్‌లను జిల్లా కమిటీ నియమించింది. ఈ మేరకు ఆదివారం వరంగల్‌లోని గోల్డెన్ గార్డెన్స్ లో జరిగిన ప్రమాణ స్వీకారోత్సవంలో రాష్ట్ర నాయకుల చేత ప్రమాణస్వీకారం చేశారు. ఆర్యవైశ్యుల ఉన్నతికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని, జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రతి కార్యక్రమంలో విధిగా పాల్గొని విజయవంతం చేస్తామని నూతనంగా నియమించబడ్డ సభ్యులు తెలిపారు.

తమ నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు దుబ్బ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గార్లపాటి నాగేంద్రబాబు, కోశాధికారి గందె శ్రీనివాస్ గుప్తాకు వారు కతజ్ఞతలు తెలిపారు.



రాష్ట్రస్థాయి పోలీస్ డ్యూటీ మీట్‌కు ఎంపికైన ములుగు జిల్లా పోలీసు అధికారులు

నవతెలంగాణ-ములుగు

రాష్ట్రస్థాయి పోలీస్ డ్యూటీ మీట్ కు ములుగు జిల్లా పోలీసు అధికారులు ఎంపిక కాగా జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ వారిని ఆదివారం అభినందించారు. తెలంగాణ రాష్ట్ర మొదటి పోలీస్ డ్యూటీ మీట్ సందర్భంగా వివిధ విభాగాలలో పోలీస్ అధికారులకు సిబ్బందికి పోటీలు ఈ ఏడాది సెప్టెంబర్ 25న నిర్వహించగా ములుగు జిల్లా నుండి జోనల్ స్థాయికి ఎంపికై రామగుండం పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో జరిగిన జోనల్ స్థాయి పోటీలకు ఈనెల 03- నుండి 04 వరకు పోటీలు జరగగా ములుగు ఆర్ఐ అడ్మిన్ వెంకటనారాయణ ఆధ్వర్యంలో పోటీలో పాల్గొన్నారు. పరిశోధన, శాస్త్రీయ దర్యాప్తు విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ములుగు జిల్లా తాడ్వాయి స్టేషన్ హౌస్ ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి మొదటి స్థానంలో నిలిచారు. ఏఎస్ఐ స్థాయిలో ములుగు పోలీస్ స్టేషన్ జుకీర్ హిస్సేన్,విధ్వంస వ్యతిరేక తనకి విభాగంలో పిసి 112రాజేష్ మొదటి స్థానం, కంప్యూటర్ అవగాహన విభాగంలో కానిస్టేబుల్ అనిల్ పిసి 575, ఆఫీస్ ఆటోమేషన్ విభాగంలో భరత్ పిసి 260, డాగ్ స్క్వాడ్ మందు పాతర తనిఖీ విభాగంలో అశోక్ పిసి 222,ట్రాకర్ విభాగంలో నరేష్ పిసి117 ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో జరుగనున్న పోటీలకు ఎంపికయ్యారు. జిల్లా ఎస్పీ పలు విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనందున అభినందనలు తెలియజేస్తు జాతీయ స్థాయిలో ఎంపికై ప్రతిభ కనబర్చాలని శుభాకాంక్షలు తెలియజేశారు.

8న బతుకమ్మ ఉత్సవాలను విజయవంతం చేయండి

నవతెలంగాణ-ములుగు

టీఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా ఆధ్వర్యంలో ఈ నెల 8న మంగళవారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సహకారంతో మంత్రి ధనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరై జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో సాయంత్రం 4గంటలకు బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభమవు తాయని టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పోలు రాజు, జిల్లా కార్యదర్శి మహిళా విభాగం అధ్యక్షురాలు మేడి చైతన్య ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ బతుకమ్మ ఉత్సవాలలో జిల్లాలోని మహిళ ఉన్నతాధికారులు, మహిళా అధికారులు, మహిళా ఉద్యోగులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.